PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...




ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 25, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 15 - మార్చి - 2026 , వెల రూ.5/-

## గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి : మంత్రి సీతక్క

భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైంది ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి..



హైదరాబాద్: బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ వార్తలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన

## మాట ఇచ్చాం.. పనులు చేస్తాం.. గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా!

'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు

- ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది
- 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలి
- మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం
- సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు



అమరావతి: ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

జాతీయ ప్రయోజనాల విషయంలో

ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.


నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదు

అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు

అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు.

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంద



## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

## గ్యాస్ కష్టాలు: పనుల్లేక సొంతూళ్లకు వలస కూలీలు



తిరువనంతపురం: దేశాన్ని ఎల్పీజీ కొరత అతలాకుతలం చేస్తోంది. వంట గ్యాస్ దొరక్క వందలాది హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడటంతో మరో పెను సంక్షోభం తెరపైకి వచ్చింది. ఉపాధి కోల్పోయిన వేలాది మంది వలస కార్మికులు తమ సొంత రాష్ట్రాలకు తిరుగుపయనం అవుతున్నారు. కేరళలోని హోటల్ రంగం ప్రధానంగా పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలపైనే ఆధారపడి నడుస్తోంది. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటం, మరోవైపు రంజాన్ పండుగ

## మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్.. త్వరలో భారత్‌కు వస్తానని సందేశం



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త,

## అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం



- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది
- ★ మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు
- ★ శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.
- ★ "ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించు కోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష
- రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశాం
- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు
- గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు



హైదరాబాద్, : గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఇవాళ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా

## ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి



- తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడారు
- కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి
- మహిళలపై ఎమ్మెల్యేలే అత్యాచారాలు చేస్తున్నారని ఆమె అన్నారు

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన



రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు

గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి

ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు

## ఫలించిన దౌత్యం.. హోర్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు



భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించారు ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది

## గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు



గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే

ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారు

ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు

# ఫలించిన దౌత్యం..

## హోర్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు

ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నడుమ హోర్ముజ్ జలసంధిలో భారత నౌకలకు మార్గం సుగమమైంది. ఇప్పటికే రెండు ఎల్పీజీ నౌకలు ఈ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన నేపథ్యంలో, మరిన్ని భారత ట్యాంకర్లు ఈ కీలక జలమార్గాన్ని దాటేందుకు సిద్ధంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు శనివారం తెలిపాయి. భారత నౌకలకు సురక్షిత మార్గాన్ని కల్పిస్తామని ఇరాన్ హామీ ఇవ్వడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చల ఫలితంగా రవాణాకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ రంగ సంస్థ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన ‘శివాలిక్’, ‘నందా దేవి’ అనే రెండు చమురు ట్యాంకర్లు ఇప్పటికే భారత్‌కు బయల్దేరాయి. మరో రెండు రోజుల్లో ఇవి ముంబై లేదా కాండ్లా పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. ‘శివాలిక్’ నౌకకు భారత నౌకాదళం భద్రత కల్పిస్తోంది. ‘నందా దేవి’ నౌక 46,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో వస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) మార్చి 12 నాటి సమాచారం ప్రకారం, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో మొత్తం 28 భారత నౌకలు ఉన్నాయి. వీటిలో 778 మంది భారత సిబ్బంది ఉన్నారు. ఈ నౌకల్లో సుమారు 2.15 లక్షల టన్నుల ఎల్ఎన్జీ, 4.15 లక్షల టన్నుల ఎల్పీజీ, 17.5 లక్షల టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది. ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో 20 శాతం హోర్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఇక్కడి ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించిన సంగతి తెలిసిందే.

## గ్యాస్ కష్టాలు: పనుల్లేక సొంతూళ్లకు వలస కూలీలు

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటం, మరోవైపు రంజాన్ పండుగ దగ్గరపడుతుండటంతో వీరంతా ముందస్తుగానే ఇళ్లకు తరలి వెళుతున్నారు. సాధారణంగా ఎన్నికల సమయానికి వారం ముందు వెళ్లే వీరు, ఇప్పుడు గ్యాస్ కొరత వల్ల హోటళ్లు మూతపడటంతో పనులు లేక ముందుగానే సొంతూళ్లకు తరలివెళ్లిపోతున్నారు. ‘ఎల్పీజీ సంక్షోభం మధ్య చిన్న తరహా హోటల్ యజమానులు తమ సిబ్బందిని కాపాడుకోలేకపోతున్నారు. ఒక్కసారి వీరు తమ గ్రామాలకు వెళ్తే మళ్లీ రెండు మూడు నెలల వరకు తిరిగి రారు. ఇది కేరళలోని అన్ని రంగాలపై ప్రభావం చూపుతుంది’ అని కేరళ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. జయపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కేరళలోని వలస కార్మికులలో సుమారు 50 శాతం మంది ఎన్నికలు జరగబోయే బెన్గాం, అస్సాం ప్రాంతాల వారేనని గణాంకాలు చెబుతున్నాయి. కొందరు యజమానులు గ్యాస్‌కు బదులు ఇతర ఇంధనాలను వాడుతూ పనివారిని ఆపే ప్రయత్నం చేస్తున్నా, పరిస్థితులు ఆశాజనకంగా లేవు. తిరువనంతపురంలోని ప్రముఖ మాల్స్‌కు సిబ్బందిని సరఫరా చేసే ఏజెన్సీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. గతంలో 25 మంది పనిచేసే చోట ఇప్పుడు కేవలం ఐదుగురు మాత్రమే మిగిలారు. ప్రస్తుతానికి స్థానిక మహిళలతో పనులు కానిస్తున్నా, వలస కూలీలు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. గ్యాస్ సమస్య త్వరగా పరిష్కారం అయితేనే కేరళ ఆతిథ్య రంగం తిరిగి కోలుకునే అవకాశం ఉంది.

## మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్..
## త్వరలో భారత్‌కు వస్తానని సందేశం

మొదటి పేజి తరువాయి

ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త, ట్రంప్ విధేయురాలు లారా లూమర్ చదివి వినిపించారు. ఈ సదస్సులో పాల్గొన్న లారా లూమర్, తాను వేదికపైకి రావడానికి సుమారు గంట ముందు అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని సభికులకు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ చెప్పిన మాటలను ఆమె యథాతథంగా వివరించారు. “నాకు ఇండియా అంటే చాలా ఇష్టం. నేను మోదీని ఎంతగానో ఇష్టపడతానని దయచేసి వారికి తెలియజేయండి. ప్రధాని మోదీ ఒక అద్భుతమైన నాయకుడు, నా మంచి స్నేహితుడు. త్వరలోనే మరో పర్యటన కోసం నేను కచ్చితంగా భారత్‌కు వస్తానని భారత ప్రజలకు చెప్పండి” అని ట్రంప్ తనతో అన్నట్లు లూమర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ రాజకీయాలపై చర్చ జరుగుతున్న ఈ సదస్సులో లూమర్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ట్రంప్, మోదీ మధ్య ఉన్న బలమైన స్నేహబంధాన్ని ఈ సందేశం మరోసారి స్పష్టం చేసింది. గతంలో అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య ఉన్న స్నేహం ప్రపంచవ్యాప్తంగా పలుమార్లు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా 2020లో ట్రంప్ భారత పర్యటన సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో లక్షలాది మంది ప్రజల మధ్య నిర్వహించిన ‘నమస్తే ట్రంప్’ కార్యక్రమం వారిద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత బంధానికి నిదర్శనంగా నిలిచింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యం వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకుంటూ ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు
## ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో మార్చి 15వ తేదీన ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్పందిస్తూ, “గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను. ఈ పవిత్ర సమయం అందరిలో శాంతి, కృతజ్ఞత, ఐక్యతను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,” అని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే ప్రక్రియనే ఇఫ్తార్ అంటారు. ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే,
## కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం మనపై ఉందని, ఒక విధంగా యుద్ధం లాంటి పరిస్థితి కనిపిస్తోందని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భయాందోళనలు సృష్టించి తనను వేధించాలని చూస్తున్నారని అన్నారు. మనదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారుతోందని ఆరోపించారు. అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రతి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతుందని అన్నారు. అసోం పట్ల లేదా దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కానీ మోదీని ఎలా విమర్శించాలో, అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కూడా ప్రధాని స్పందించారు. వారి చర్యను యావత్ దేశం ఖండించిందని అన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ పార్టీ దేశం పైనే దాడికి దిగిందని మండిపడ్డారు. నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదని అన్నారు.

## గ్యాస్ సరఫరా, వినియోగంపై
## పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, వినియోగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని, దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. గ్యాస్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు విధించినట్టు తెలిపారు. డబుల్ సిలిండర్ ఉన్న వారికి 32 రోజుల చొప్పున రీఫిల్ బుకింగ్‌పై పరిమితి విధించినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల గ్యాస్ సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ... ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిఫైనరీలను ఆదేశించిందని, ప్రస్తుతం 10 నుంచి 20 శాతం వరకు ఉత్పత్తి మన దేశంలోనే జరుగుతోందని వెల్లడించారు. హోటల్ అసోసియేషన్లతో కూడా చర్చలు జరుపుతున్నామని, వారు బొగ్గుతో నడిచే తందూరి బట్టీల వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారని చెప్పారు. సోలార్ కుకింగ్ విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ప్రధాన ఆలయాల్లో ఇప్పటికే స్టీమ్ కుకింగ్ అమలులో ఉందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో గ్యాస్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆర్‌టీజీఎస్ ద్వారా అన్ని బృందాలతో సమావేశమై గ్యాస్ సరఫరా పరిస్థితిని సమీక్షించనున్నారని వెల్లడించారు. అధిక ధరలు వసూలు చేసే హోటళ్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి : మంత్రి సీతక్క

మొదటి పేజి తరువాయి



తెలంగాణ వార్తలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన ‘షీ స్పార్క్ 2026 ’ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి..

ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని ‘బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు’ అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు.. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్ములు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ‘ఇందిరా మహిళా శక్తి బజార్’ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని... సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన YourStory సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

మొదటి పేజి తరువాయి




రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు. అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం 6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ సప్లయ్ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 180042500333 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

## ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న దారుణాలపై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి మండిపడ్డారు. తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని చెప్పారు. హహిళలపై ఎమ్మెల్యేలే అత్యాచారాలు చేస్తున్నారని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా నియమించారో అందరికీ తెలుసని లక్ష్మీపార్వతి విమర్శించారు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే మహిళలకు న్యాయం జరిగిందని ఆమె అన్నారు. చంద్రబాబు నాయుడు సిగ్గుమాలిన నాయకుడని ఆమె మండిపడ్డారు. ‘రాష్ట్రం అత్యాచారాల ఆంధ్రప్రదేశ్ గా మారిపోయింది. కొందరు ఎమ్మెల్యేలు కూడా మహిళలపై దారుణాలకు పాల్పడటం సిగ్గుచేటు. పాపాలను పంచుకోవటంలో జనసేన కూడా భాగం పంచుకుంటోంది. పోలీసులను పనికిమాలిన వారిగా మార్చేశారు. కిరణ్ రాయల్, అరవ శ్రీధర్, కోనేటి ఆదిమూలం, నసీర్ అహ్మద్, కూన రవికుమార్.. ఇలా చెప్పుకుంటే ఎంతోమంది మహిళలను వేధించారు. దేవుడే లేడన్న చంద్రబాబు సీఎం అయ్యారు. పూజ దీపం దగ్గర సిగరెట్ ముట్టిస్తాడంటూ తన తండ్రి గురించి చెప్పిన పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. ఇలాంటి వారి చేతిలో రాష్ట్రం అధోగతి పాలవుతోంది. మహిళలకు అన్యాయం చేసిన వారు ఏమయ్యారో చరిత్ర చూస్తే తెలుస్తుంది. చంద్రబాబు మహిళలను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారు. ఇప్పుడు మేకతోలు కప్పుకుని స్తోత్రాలు మాట్లాడవద్దు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడి వీడియోలు బయటకు వస్తే ఏం చర్యలు తీసుకున్నారు? ఒక మహిళ స్వయంగా లేఖ రాసినా చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదు? దేవునితో కూడా ఆటలు ఆడుకోవటం సరికాదు. జగన్ హయాంలో దిశ యాప్, దిశా పీఎస్ లు ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పించారు. ఇలాంటి మేలు చేయటం చంద్రబాబు చరిత్రలో లేదు. ప్రజలు ఎంత అసహ్యించుకుంటున్నారో బయటకు వస్తే తెలుస్తుంది. ఆడపిల్లలను స్కూల్‌కి పంపాలన్నా కూడా ఇప్పుడు పేరెంట్స్ భయపడుతున్నారు.

## మాట ఇచ్చాం.. పనులు చేస్తాం..
## గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా!




మొదటి పేజి తరువాయి

నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని’ ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## అప్పర్ కృష్ణా ప్రాజెక్టు
## ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం



ఢిల్లీ: అప్పర్ కృష్ణా జలాల ప్రాజెక్టు (యూకేపీ) మూడో దశ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు, దానికి సంబంధించిన భూసేకరణను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. దీనిపై కేంద్రం తమ నుంచి వివరణ కోరిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఏపీ వైఖరికి వ్యతిరేకంగా తమ వాదనను ఢిల్లీలో బలంగా వినిపిస్తామని శివకుమార్ స్పష్టం చేశారు. “ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించుకోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం. ఇప్పటికే సుమారు రూ. 26,000 కోట్ల విలువైన పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతానికి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచే ఆలోచన లేదు. కేవలం మా వాటా నీటిని వాడుకోవడానికే ప్రయత్నిస్తుంటే, దానికి కూడా ఏపీ అభ్యంతరం చెప్పడం సరికాదు” అని ఆయన అన్నారు. ఇదే సమయంలో, తుంగభద్ర డ్యాం నుంచి కర్ణాటకకు చెందిన సుమారు 30 టీఎంసీల నీరు వృథాగా పోతోందని, ఈ వృథాను అరికట్టేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం సహకరించడం లేదని శివకుమార్ ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై చర్చించి, కేంద్రంపై ఒత్తిడి పెంచే వ్యూహాన్ని ఖరారు చేసేందుకు తాను, మంత్రులు హెచ్.కే. పాటిల్, ఎం.బి. పాటిల్, బోసరాజులతో కలిసి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నట్లు ఆయన వివరించారు. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ఎంపీలతో ఈ సమావేశం జరగనుంది.

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై
## మంత్రి నారాయణ కీలక ప్రకటన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. అమరావతి పరిధిలోని అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులతో కలిసి నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గ్రామ కంఠాల బయట ఏ తరహా అత్యాధునిక సౌకర్యాలు ఉంటాయో, గ్రామాల్లో కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి వివరించారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ వ్యవస్థ, ఎల్ఈడీ వీధి దీపాలు, నాణ్యమైన సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతామని... పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజధాని నిర్మాణ గడువులపై కూడా నారాయణ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల నివాస భవనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, 2027 జూన్ నాటికి 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, 1,500 కిలోమీటర్ల లేఅవుట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇక అమరావతికి తలమానికంగా నిలిచే ఐకానిక్ భవనాలు 2028 డిసెంబర్ నాటికి పూర్తవుతాయని వివరించారు. నిన్ననే ఉండవల్లి వద్ద స్టీల్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన మంత్రి, నేడు నేరుగా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించడం విశేషం.

## బండి సంజయ్ పాదయాత్రలో... డ్రోన్ తగిలి తేనెటీగల దాడి

హైదరాబాద్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాదయాత్ర సందర్భంగా తేనెటీగలు దాడి చేశాయి. ‘అంజన్న ఆశీర్వాద యాత్ర’ పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు చేపట్టిన పాదయాత్రలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామడుగు మండలం కోన్‌రావుపేట సమీపంలో పాదయాత్ర దృశ్యాలను చిత్రీకరించేందుకు పలువురు అభిమానులు డ్రోన్ ఎగురవేశారు. అది పక్కనే ఉన్న చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు తగిలింది. దీంతో తేనెటీగలు లేచి, పలువురు కార్యకర్తలపై దాడి చేశాయి. తేనెటీగల దాడితో కార్యకర్తలు భయాందోళనకు గురయ్యారు. తేనెటీగలు నలుగురు కార్యకర్తలపై దాడి చేశాయి. అప్రమత్తమైన బండి సంజయ్, ఆయన సిబ్బంది వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం వైద్యులు బండి సంజయ్‌కి రొటీన్ వైద్య పరీక్షలు చేశారు. ఆ తర్వాత పాదయాత్ర తిరిగి ప్రారంభమైంది. ఈ అంజన్న ఆశీర్వాద యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు వరకు 40 కిలోమీటర్లు కొనసాగుతుంది. ఉదయం ప్రారంభమైన ఈ యాత్ర సాయంత్రానికి చేరుకుంటుంది.

## కీలక రంగాల్లో భాగస్వామిగా తెలంగాణ..
## టాంజానియా బృందంతో మంత్రి

హైదరాబాద్: డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలెప్మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్ సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. ‘తెలంగాణ – టాంజానియా’ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. ‘మీ సేవ’ ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, ‘వీ హబ్’ మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, స్టార్టప్ ఎకో సిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక ‘నాలెడ్జ్ పార్ట్నర్’గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నారు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి... తెలంగాణలోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ‘డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో సాధించిన ప్రగతి, చేపట్టిన సంస్కరణలు మాకు స్ఫూర్తిదాయకం. అందుకే.. తెలంగాణతో కలిసి పని చేసేందుకు త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం’ అని టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి ఫాత్మా మబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్, ప్రెసిడెంట్స్ డెలివరీ బ్యూరో – హెడ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్ మెంట్స్ జాన్ మహుండి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవరంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు



కాకినాడ జిల్లా, కిర్లంపూడి మార్చి 14 నేటి శుభోదయ :జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు బొదిరెడ్ల సుబ్బారావు ఉమామహేశ్వరి దంపతులచే శ్రీ సీతారామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మణిమ్మ దంపతులు హాజరై సీతారాముల పట్టాభిషేక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కనులు పండుగ నిర్వహించుకున్నామని శ్రీ సీతారాముల పట్టాభిషేకం ధర్మ సంస్థాపనకు, సుపరిపాలనకు ప్రతీక సీతారాముల జీవితం అందరికీ స్ఫూర్తి అని వారి ఆశీస్సులతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జీనుమణి బాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మాజీ ఎంపీటీసీ బోదిరెడ్ల పుష్ప రత్నం, పంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, బొడ్డేటి సుమన్, యడల రాంబాబు, శరకణం రాజబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఏపీ క్యాబినెట్ ఆమోదం

అమరావతి, అజయ్ నారగాని - నేటి శుభోదయ) సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్లకు పరిపాలనా అనుమతులిచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.క్యాబినెట్ నిర్ణయాలుతీసుకున్నామని, రూ.119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం,రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదనలకు ఆమోదం,300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులుగా అప్గ్రేడ్ ప్రతిపాదనకు ఆమోదం,చిన్న పరిశ్రమలకు ఊతమిస్తూ దాదాపు 17వేలమందికి ఉపాధి లభించేలా చర్యలు3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్లు ఆర్థిక వనరులు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం, ఎస్ఆర్ఎ



పట్టాదారులకు రాయితీలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం.మిషన్ శక్తి కింద ' సఖీ నివాస్' పేరుతో పనిచేసే మహిళల కోసం క్రెచ్ సౌకర్యాలతో హాస్టళ్లు తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట గెజిట్కు ఆమోదం. పబ్లిక్ ఎంప్లాయ్మెంట్ ఆర్డర్లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్ అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు కేటాయింపు పోలవరం ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు, క్యాబినెట్లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు.

## జగ్గంపేటలో వి రెసిడెన్సి ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 14 నేటి శుభోదయ: జగ్గంపేట గ్రామశివారు ఆదిత్య హాస్పిటల్ ఎదురుగా అత్యాధునిక వసతులతో నిర్మాణమైన వి రెసిడెన్సి శనివారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వి రెసిడెన్సి యజమానులు ఓబిణి వీర్రాజు, కూచిపూడి వీరబాబు,మార్నివెంకటకృష్ణ, మద్దిపాటి రాంబాబు, మనోజ్ మాట్లాడుతూ జగ్గంపేటలో సామాన్యులకు అందుబాటులో ఈ రెసిడెన్సీలో సింగిల్ ఏసీ రూములు, డబల్ ఏసీ రూములు, నాన్ ఏసీ రూములు అత్యధిక సదుపాయాలతో సరసమైన ధరలకే లభిస్తాయని 24 గంటలు రూమ్ సర్వీస్, హాట్ వాటర్ స్పెసిలిటీ, లభిస్తుందని మా రెసిడెన్సీ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, అఖిలపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రనలంద హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్.



గుడివాడ, మార్చి 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థి విద్యార్థినీలకు విజయం సమకూర్చాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆంధ్రనలంద మునిసిపల్ హైస్కూల్లో పదవితరగతి పరీక్ష సమాగ్రిని అందచేసిన అనంతరం మాట్లాడుతూ సమాజమే దేవాలయంగా భావిస్తూ ప్రజలకు ఏదో విధంగా సహాయం చేయాలని ఆలోచనతో గుడివాడ పట్టణంలో ఉన్న పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థి, విద్యార్థినిలకు ఆల్ ద బెస్ట్ తెలియజేసి వారికి పరీక్షలకు కావలసిన సామాగ్రి అందజేయడం జరిగిందని తెలియజేశారు. స్టూడెంట్స్ అందరూ మీరు చదువుకునే స్కూలుకు మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని, కోరారు. పదో తరగతి స్టూడెంట్స్ చాలా జాగ్రత్తగా ఉండాలని చెడు అలవాట్లకి దూరంగా ఉండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాటలని గౌరవిస్తూ దేశ సమాజ సేవకై పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర నలంద మున్సిపల్ హై స్కూల్ ఉపాధ్యాయులు, గుడివాడ పట్టణ బిజెపి మహిళా అధ్యక్షురాలు బోనం గోపిక, లంక రాంబాబు, కుంభం అయ్యప్ప, పండు, గాదె చరణ్, పాఠశాల విద్యార్థి ,విద్యార్థినీలు మరియు ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్ ను పది నిమిషాల్లోనే మహిళకు అందజేసిన పట్టణ సిఐ రాంబాబు



బాపట్ల నేటి శుభోదయమార్చి 14 : ఈ రోజు ఉదయం బేతపూడి ఇందిరా దేవి అనే ఒక మహిళ జడ్పీహెచ్ స్కూల్ పాండురంగాపురంలో స్కూల్ అసిస్టెంట్ గా వర్క్ చేస్తున్నట్లు ఒక ఆటో ఎక్కి గవర్నమెంట్ హాస్పటల్ నుంచి క్లాక్ టవర్ వద్ద ప్రయాణిస్తున్న సందర్భంలో తన ఫోను మిస్ అయినట్లు స్టేషన్ కు వచ్చి సమాచారం ఇవ్వగా దానిపై వెంటనే బాపట్ల టౌన్ సిఐ రాంబాబు ఐటీ కోర్ టీం సహాయంతో ఆ సెల్ ఫోన్ ని ట్రేస్ చేసి పది నిమిషాల వ్యవధిలో,ఆ మహిళను పిలిచి ఆ సెల్ ఫోన్ అందించడం జరిగింది. దానికి గాను సదరు మహిళ బాపట్ల పట్టణ పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణకు ఆహ్వాన పత్రం అందించిన ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు




కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 14 నేటి శుభోదయ:జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా మార్చి 16వ తేదీన 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ అమరావతిలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకు శనివారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆహ్వాన పత్రం అందించి ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ప్రజా రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల స్థలంలో 58 అడుగుల అమరజీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణ, స్మృతి వనం, ఆడిటోరియం, మినీ థియేటర్, మ్యూజియం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. త్యాగం మర్చిపోలేదని, త్యాగాన్ని గుర్తిస్తే చరిత్ర మాట్లాడుతుందని, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం, భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఆయన ప్రాణ త్యాగం భావితరాకు స్ఫూర్తి అని అమరావతి కేవలం ఒక రాజధానిగా కాకుండా సంస్కృతి, త్యాగం, పునర్నిర్మాణ సంకల్పం కలిసిన పవిత్ర భూమి అని నేడు అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశల ప్రతిరూపం అని రేపటి తరాలకు మార్గదర్శిక వెలుగు అని అలాంటి పవిత్ర భూమిపై త్యాగానికి ప్రతీక గా నిలిచే మహనీయుడు స్మృతి వనం చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



గుడివాడ, మార్చి 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయం లో ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ జండా వందనం ఘనంగా నిర్వహించారు. అనంతరం జనసేన నాయకులు కేకును కట్ చేసి నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొదమల గంగాధర్, పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, రూరల్ మండల అధ్యక్షులు ఇంటూరి గజేంద్ర టౌన్ కమిటీ నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బాపట్ల నేటి శుభోదయ మార్చి 14: మన జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా బాపట్ల పట్టణ ఏరియా హాస్పిటల్ లోని పేషెంట్లకు & గర్భిణీ స్త్రీలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, తదుపరి జనసైనికుడు కామిశెట్టి సాయిబాబు ఆధ్వర్యంలో గడియార స్తంభం & పాత బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిట్లవానిపాలెం మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా)ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు & బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాదురి, జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు గోపాలం లక్ష్మీ కళ, యాజలి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఇకుర్తి చక్రపాణి,,రాజు ఖాజీపాలెం చైర్మన్ మెండు శివ పార్వతి కిషోర్, నంగనం సుబ్బరాజు, పోలేరమ్మ తల్లి దేవస్థానం ముఖ్య కార్యదర్శి రాగం శివరాం ప్రసాద్, వీరమహిళలు నామన అశ్విని, ఉస మాధవి, ఆకిశెట్టి నాగమల్లేశ్వరి, కామిశెట్టి సాయిబాబు, షేక్ మున్న, ఇమడాబత్తుని సుధాకర్ నాయుడు, చల్లపల్లి ఏసోబు, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, మరియు జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొని జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## గండేపల్లిలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కాకినాడ జిల్లా, జగ్గంపేట మర్చి 14 నేటి శుభోదయ :జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గండేపల్లి లో ఘనంగా జరిగాయి. గండేపల్లి. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గోన శివ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ నాయకులు, కార్యకర్తలు కలిసి సింగరంపాలెం రోడ్డు సెంటర్లో వద్ద జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆశ వర్కర్లకు బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి ప్రజల సమస్యల పరిష్కారానికి, పారదర్శక రాజకీయాలకు మరియు సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత మరియు ప్రజల సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రజల మద్దతుతో మంచి పాలన సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్నదాతకు భరోసాగా కూటమి ప్రభుత్వం

**"రైతన్న మీకోసం" కార్యక్రమంలో ఇంటింటికి ప్రచారం...**

**అన్నదాత సుఖీభవ క్రింద రైతులకు ఏటా 20, వేలు ఆర్థిక సాయం..**

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ..**



నేటి శుభోదయ ప్రతినిధి అమరావతి మార్చి 4 : రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఏడాదిలో ప్రతి రైతుకు రూ 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ కొనియాడారు అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు రాష్ట్రంలోని 46.5 లక్షల మంది రైతులకు రూ 2.60 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఎన్నికల మేనిఫెస్టో చెప్పినట్టుగా రైతులకు అండగా తమ ప్రభుత్వం నిలుస్తుందని ఆయన తెలిపారు కేంద్రం ఇచ్చే రూ 6 వేలు కు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలు కలిపి మొత్తం రూ 20 వేల రూపాయలు ఈ ఏడాది రైతులకు అందించామని ఆయన తెలిపారు గత వైసిపి ప్రభుత్వం కేవలం రూ 7500 ఇచ్చి చేతులు దులుపుకుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తమ కూటమి ప్రభుత్వం రైతులకు అందజేశామని ఆయన తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి 18 వరకు 23 నుండి 25 తేదీ వరకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం పై "రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, విజయవంతం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపును మేరకు ఇంటింటికి ప్రచారం చేయాలని ఆయన కోరారు విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలో రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు దాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలోపే రైతులకు డబ్బు చెల్లిస్తున్నామని రైతులకు సబ్సిడీపై డ్రోన్లు యంత్ర పరికరాలు ఇస్తున్నారని ఆయన తెలిపారు॥6

## కర్లపాలెంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 14: నేడు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధినేత & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో జనసేన పార్టీ దిమ్మ వద్ద జెండా వందనం చేసినంతరం కర్లపాలెంలో రమణ గారి హాస్పటల్లో పేషంట్స్ కి బ్రెడ్, బిస్కట్లు,పండ్లు పంపిణి చెయ్యటం జరిగింది...ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు & బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ,మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు,మాజీ కర్లపాలెం జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ఆకుల వెంకట నారాయణ,బాపట్ల జనసేన పార్టీ సీనియర్ నాయకులు కారుమూరి ఆంజనేష్,కర్లపాలెం మండల సంయుక్త కార్యదర్శి షైక్ ఆరిఫ్,శరబంది,నరేష్, సోమన సురేంద్ర, అడపాల వంశీకృష్ణ మరియు జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు....

## విజయవాడలోని 14 అదనపు జిల్లా సెషన్స్, కోర్ట్ ఫ్యామిలీ కోర్టు



అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వడ్డేశ్వరం ప్రసాదరావు పదవి బాధ్యతలు చేపట్టే సందర్భంగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నాయకులు వర్ల రామయ్య గారిని మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వర్ల రామయ్య కు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వడ్డేశ్వరం ప్రసాదరావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్పీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# మన రేఖపల్లి పి.హెచ్.సి.లో!..

**ఆదర్శవంతమైన వైద్య సేవలు!.. ప్రత్యేకశ్రద్ధతో పర్యవేక్షణ!.. అందరికీ అందుబాటులో!.. ఆయుర్వేద వైద్యురాలు స్వర్ణలత!..**




వి.ఆర్.పురం,మార్చి14(నేటి శుభోదయ ప్రతినిధి)మన రేఖపల్లి ప్రభుత్వం వైద్యశాలలో ప్రత్యేక శ్రద్ధతో ఆదర్శవంతమైన వైద్యసేవలు అందరికీఅందుబాటులో 24 గంటలు ఉన్నాయని,ఆయుర్వేద వైద్యురాలు స్వర్ణలత,స్పష్టంచేశారు.శనివారం నేటి శుభోదయ ప్రతినిధితో!డాక్టర్ స్వర్ణలత,మాట్లాడుతూ పి.హెచ్.సి,లో24 గంటలు అద్భుతమైన వైద్యసేవలు అందించేందుకు,సిబ్బంది సిద్ధంగా ఉన్నారనివివరించారు.లాబ్ టెక్నీషియన్,పార్మాసిస్ట్,డాక్టర్ ఎప్పుడూఉంటారనిసూచించారు.ఆయుర్వేద సేవలుఉన్నాయని,నిత్యంరోగులను పరీక్షించి మందులు ఇవ్వడం జరుగుతుందనితెలిపారు.ఎమర్జెన్సీ సమయంలోఅంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు.మారు మూల ఏజెన్సీగ్రామాలనుండిరోగులు వస్తున్నారని,ఎవ్వరికీ ఇబ్బందులు లేకుండా వైద్యసేవలు చేస్తున్నామని చెప్పారు.అన్నీ రకాలమందులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అవసరమైన సందర్భాల్లో గ్రామాల్లోమెడికల్ క్యాంపులు ఏర్పాటుచేస్తున్నామనిపేర్కొన్నారు.వార్డుల్లో ఉన్నరోగులకు ప్రతీరెండుగంటలకు ఒకసారిపర్యవేక్షణచేస్తామని తెలిపారు.నైట్ డ్యూటీలో ఎమర్జెన్సీలో కూడావిస్తృతంగా వైద్యసేవలుఉంటాయని అన్నారు.మా పరిధి దాటితే కోతులగుట్ట ఆసుపత్రికి "రిఫేర్" చేస్తామనితెలిపారు.పైఅధికారులు సూచనలుసిబ్బంది సహాకారంతో అందరికీఅన్నీవేళలావైద్యసేవలు అందించేందుకుసిద్ధంగాఉన్నామన్నారు

## కార్యకర్త కుటుంబం కు తెలుగుదేశం పార్టీ ప్రమాద భీమా రు. 5 లక్షలు అందజేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



నేటి శుభోదయ,చిత్తూరు జిల్లా నగరి:వడమాలపేట మండలం ఎస్. బి. ఆర్ పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ముద్దులూరు నరసింహులు రాజు ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. వీరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుని ఉండడంతో కార్యకర్తల సంక్షేమ విభాగం నుండి భీమా మంజూరు అయింది. వీరి కుటుంబం కు ప్రమాద భీమా కింద మంజూరు అయిన రు. 5,00,000 ల మంజూరు పత్రంను వారి సతీమణి భవాని గారికి అందజేసి, కుటుంబ సభ్యులను నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారు పరామర్శించారు.కార్యకర్తల సంక్షేమం కోసం జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారు అధిక ప్రాధాన్యత ఇస్తూ, పార్టీ లో కార్యకర్తలకు గౌరవం ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు.

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారికి ఆహ్వానం



బాపట్ల నేటి శుభోదయమార్చి 14 :అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా, అమరావతిలోని శాఖమూరు పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారిని ఆహ్వానించారు. శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా, తుళ్లూరు - పెద్దపరిమి రోడ్డులోని శాఖమూరు పార్కులో ఈ భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మార్చి 16వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ఈ ఆవిష్కరణ మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం నేతలు ఎమ్మెల్యే గారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కోళ్ళపూడి వెంకటేశ్వర కుమార్, కమిటీ సభ్యులు కోళ్ళపూడి శివన్నారాయణ, మరియు గాదం శెట్టి వెంకటేశ్వర్ గుప్తా పాల్గొన్నారు

# మన ప్రభుత్వ వైద్యశాలలో!..

## సర్వికల్ కాన్సర్ క్యాంపియన్!..

### రేఖపల్లి పి.హెచ్.సి!వైద్యాధికారి డాక్టర్ నీలుఫర్!..



వి.ఆర్.పురం,మార్చి14(నేటి శుభోదయ ప్రతినిధి)మన రేఖపల్లి,ప్రభుత్వ వైద్యశాలో సర్వేకల్ క్యాన్సర్ క్యాంపియన్ ఏర్పాటు చేశామని డాక్టర్ నీలుఫర్,తెలిపారు.శనివారం పోలవరం జిల్లా,వరరామచంద్రాపురం, మండలం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన,హెచ్.పి.వి,టీకా!(గర్భశ్య ముఖ కాన్సర్ )సర్వేకల్ కాన్సర్ ప్రవేశ పెట్టిన కంపియాన్ ను రేఖపల్లి,పి.హెచ్.సి,లో శనివారం,డాక్టర్ నీలుఫర్,ఆధ్వర్యంలో,రేఖపల్లి సర్పంచ్ సరోజిని,సమక్షంలో సర్వేకల్ కాన్సర్ కంపియాన్,నిర్వహించడం జరిగిందన్నారు.ఈసందర్భంగా డాక్టర్ నీలుఫర్,మాట్లాడుతూ,హెచ్.పి.వి, వాక్సిన్ గురించి పిల్లలకు,తల్లి దండ్రులకు ఈవాక్సిన్ గురించి హావగాహన కల్పించామన్నారు.ప్రభుత్వం ప్రకటించిన వయస్సు వారికి 14,15సంవత్సరాలు పిల్లలకు ఈ టీకా వేస్తామని వివరించారు.ఇదివారి తల్లిదండ్రులు అనుమతితో తల్లిదండ్రుల సమక్షంలో ఈవాక్సిన్ వేస్తామన్నారు.దీనికి ఎటువంటి సైడ్ ఆఫేక్ట్ ఉండవని,గర్భశ్య కాన్సర్ కు ఈటీకా నివారణని చెప్పారు.ఇదిభయట వేయించినచో దీనికి 10000 /- పదివేలు రూపాయలు తీసుకుంటారని మన రేఖపల్లి,పి.హెచ్.సి లో ప్రభుత్వం ఫ్రీ గా వేస్తున్నారని సూచించారు.కెన్సర్ కారణంగా మంది మరణిస్తున్నారని,అందరు గమనించి 14,15,సంవత్సరాలు వారి తల్లిదండ్రులు అలోచించి ఈ హెచ్.పి.వి, వాక్సిన్ వేయించవలిసిందిగా కోరుతున్నామన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో రేఖపల్లి సర్పంచ్ సరోజిని,ఆయుర్వేద డాక్టర్ స్వర్ణ లత,పి.హెచ్.ఎన్ భద్రకాళి,ఏ.ఎన్. ఎం,లు,హెల్త్ అసిస్టెంట్స్, స్టాఫ్ నర్స్,ఆశలు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జనం కోసం జనం నుంచి పుట్టిన పార్టీ జనసేన

### –సందు పవన్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం



గుడివాడ, మార్చి 14 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సందు పవన్ కార్యాలయం వద్ద కార్యకర్తలు, వీర మహిళలు, స్థానిక నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు.తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకులు కట్ చేసిన జనసేన నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు కొండంత అండ జనసేన జెండా అని. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కష్టార్జితంతో పెట్టిన పార్టీ జనసేన పార్టీ .గడిచిన 12 సంవత్సరాల జనసేన ప్రయాణం అనేక ఒడిదుడుకులు, అవమానాలతో సాగిందని నేడు జనసేన పార్టీ సాధించిన విజయం ఒక చరిత్రని దేశ రాజకీయాల్లో జనసేన పార్టీ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది ప్రశ్నించే తత్వం నుంచి పాలనలో భాగస్వామ్యం వరకు జనసేన ప్రస్థానం రాజకీయాల్లో ఒక సంచలనమని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి నిజాయితీ నిబద్ధతే జనసేన ను నేడు ఈ స్థాయికి తీసుకువచ్చింది. 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడానికి, జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడానికి జనసేనని పవన్ కళ్యాణ్ కారణమని ఇంతటి విజయాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నేడు ఉపముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా నిబద్ధతతో సేవలందిస్తున్నారని. రాష్ట్ర అభివృద్ధి మాత్రమే జనసేన ఆకాంక్ష అని. జనసేన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి గారు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని. గుడివాడ నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యకర్తలు ఎం . పి .బాలసౌరి చేస్తున్న అభివృద్ధిని చూసి గర్వపడుతున్నారని. నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి. పేర్ని జగన్, జనసేన నాయకులు. పంచకర్ల అమర్, కోన కేశవ, కోయిలపు రాము, సయ్యద్ నజీర్, గాడి కిరణ్, బురిడీ శాంతి నాయుడు, శీతాల రామకృష్ణ,వంగలపూడి రాము, వడ్డే రామ శేషగిరి, అర్జా కృష్ణా, కందికొండ దుర్గ, మోగసాల ఆదినారాయణ, కొల్లూరి కిరణ్, గెడ్డం శ్రీను, షేక్ రబ్బానీ,ఉంగరాల శేషగిరిరావు,ఒరుపులు శ్రీను, భాగి సుమంత్,శయన శ్రీనివాసరావు, షేక్ సర్దార్ జాని,ట్రైలర్ కర్ణ, బండారు నోబుల్ నాయుడు,వీర మహిళలు.. సీతాల సుభాషిని, జడిమేను కనకదుర్గ, షేక్ మస్తానీ, వడ్డే కోటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు మండలంలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):చింతూరు మండలంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన వీరమహిళ తీగల కవిత చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చట్టి జంక్షన్ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడిన వీరమహిళ తీగల కవిత, మండల అధ్యక్షుడు మడివి రాజు, సీనియర్ నాయకుడు పయ్యాల నాగేశ్వరరావులు జనసేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షులు తీగల రవి, ప్రధాన కార్యదర్శి బేడే సతీష్, కారం దుర్గారావు, సంయుక్త కార్యదర్శులు మడివి రవి, దోమల భగత్, మీడియం సుధీర్, కుంజా నాగు, కొవ్వాసి వెంకటేష్, నగేష్, మహేష్, పొడియం నాగార్జున్, పయ్యాల ప్రవీణ్, ప్రదీప్ తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

### ఎంఈఓ వెంకటేశ్వర్లు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):చింతూరు మండలంలో సోమవారం నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ సెంటర్లు నాలుగు, ఓపెన్ సెంటర్లు రెండు కలిపి మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో ఈనెల 16వ తేదీ సోమవారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించబడునని పేర్కొన్నారు, రెగ్యులర్ విద్యార్థులు 623 మంది వన్స్ ఫెయిల్ (ప్రైవేట్) విద్యార్థులు 17 మంది ఓపెన్ విద్యార్థులు, 152 మంది మొత్తం, 812 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు, అన్ని పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలు కల్పించడం జరిగింది, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి పరీక్షా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ ద్వారా స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించడం జరిగిందన్నారు , విద్యార్థులందరూ అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## అంకాలమ్మ తల్లి తిరుణాలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం



నేటి శుభోదయ నంద్యాల : నంద్యాల జిల్లా ప్రతినిధి : నంద్యాల మార్చి 14 న్యూస్ :గోస్పాడు మండలం, సాంబవరం గ్రామంలో వెలసియున్న శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవ ఆహ్వాన పత్రికను నంద్యాల మంత్రి గారి క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర మైనారిటీ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి సాంబవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు శనివారం అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని గ్రామంలో శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని. పండుగ రోజున ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన “ఎద్దుల బల ప్రదర్శన“ (బండ లాగుడు పోటీలను) ప్రారంభించవలసిందిగా మంత్రి ఫరూక్ గారిని సాంబవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి , సాంబవరం గ్రామ మాజీ సర్పంచ్ జూపల్లి రామగోపాల్ రెడ్డి , టిడిపి నాయకులు జూపల్లి రామ భూపాల్ రెడ్డి ,జూపల్లి వెంకటరమణారెడ్డి , వాల్మీకి సంఘం సభ్యులు ఎస్ ఆదినారాయణ ,గోపవరం చంద్రుడు ,ఎం వెంకటయ్య చెన్నూరు నాగేంద్ర ,కొత్తపల్లి నాగలింగం ,కడియాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మన,వి.ఆర్.పురంలో

### జనసేనపార్టీ13వ ఆవిర్భావ దినోత్సవం!...

### జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!...

వి.ఆర్.పురం,మార్చి14(నేటి శుభోదయ ప్రతినిధి)ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రతీకార్యకర్త,ప్రతీ జనసైనికుడు పనిచేయాలని జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, జనసైనికులకు విజ్ఞప్తి చేశారు. శనివారంజనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సం పురస్కరించుకొని,వి.ఆర్.పురం,మండలంలో భారీర్యాలీ నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి.తొలుత పార్టీ కార్యాలయంవద్ద జనసేన పతాకాన్ని అధ్యక్ష కార్యదర్శిలు,ములకాల సాయికృష్ణ, బాగుల అంజన్ రావు,జనసేనపార్టీ జెండా ఆవిష్కరించారు.జై జనసేన.జై పవన్ కళ్యాణ్,అంటూ నినాదాలు చేశారు.12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు,తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,మాట్లాడుతూ జనసేన అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఆశించిన మార్పు కోసం,సిద్ధాంతాలకోసం ప్రతి జనసైనికుడు సైనికుడిలా పనిచేయాలి.రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా పుట్టిన జనసేన పార్టీ, నేడు ప్రజలగుండెల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకుందని ఆయన తెలిపారు.రాబోయే రోజుల్లో వి.ఆర్.పురం,మండలంలో రంపచోడవరంనియోజకవర్గంలో పార్టీనిమరింత బలోపేతం



చేస్తాంమని స్పష్టంచేశారు.ప్రశ్నిస్తానని ప్రజల పక్షాన పోరాడుతానని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,చెప్పిన మాటలు చెవిలో ఇప్పటికీ మారుమ్రోగుతున్నాయని వివరించారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు జనసేనపార్టీ కీలక భూమిక పోషిస్తుందని వివరించారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,మాట్లాడుతూ నాయకుడంటే పవన్ కళ్యాణ్,లా ఉండాలని,ఎన్నేళ్లయినా కూటమి ప్రభుత్వం కలిసికట్టుగానే, ఉంటుందని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఒక్కటేనని నీతివంతమైన పాలన సాగుతోందని,ఎవ్వరి కళ్ళుపడకుండా ఉండాలన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్నీరంగాల్లో సమగ్రాభివృద్ధికి కలిసి పని చేస్తున్నారని వారన్నారు.ఈ సందర్భంగా జనసేనపార్టీకి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, అభిమానులకు, జనసైనికులకు, జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, మాట్లాడుతూ,సైకోపాలన పోయింది,ప్రజలు సంతోషంగా ఉన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంది,ఇక సైకో ఆటలుసాగవని హెచ్చరించారు.ఈ సందర్భంగా జనసైనికులకు, అభిమానులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ నాయకులు ముత్యాల రాంబాబు,ఇందారపు ప్రసాద్,మాట్లాడుతూ ఎన్ని సంత్సరాలైనా కూటమి కూటమిగానే ఉంటుందని, అందులో ఏలాంటిసందేహాలు అవసరంలేదని స్పష్టంచేశారు.రాబోవు స్థానికసంస్థల ఎన్నికల్లో కూటమిగానే పోటీ చేస్తాం అన్నీ స్థానాలు గెలుపుదిశగా ప్రచారం నిర్వహిస్తామన్నారు.అనంతరం రేఖపల్లి ప్రభుత్వం వైద్యశాలలో రోగులకుపండ్లు, పాలు,బ్రెడ్, పంపిణీచేశారు. ఈకార్యక్రమంలోజనసైనికులు, కూటమి నాయకులు అభిమానులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# అమరజీవి విగ్రహావిష్కరణకు పకడ్బందీ ఏర్పాట్లు

- –రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- –తూళ్లూరు అమరజీవి స్మృతివనంలో మంత్రి పర్యటన
- –58 అడుగుల పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాట్ల పరిశీలన
- –ఈ నెల 16న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా విగ్రహావిష్కరణ
- –భారీగా తరలొస్తున్న జనాలు
- –ఏర్పాట్లలో అలసత్వం చూపొద్దు : మంత్రి సవిత ఆదేశం



అమరావతి, మార్చి 14 ( అజయ్ నారగాని –నేటి శుభోదయ ) అమరజీవి పొట్టి శ్రీరాముల ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, ఆంధ్రజాతి కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న లక్ష్యంతోనే పొట్టి శ్రీరాముల స్మృతివనం ఏర్పాటుచేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత తెలిపారు. పొట్టి శ్రీరాముల 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల అమరజీవి కాంస్య విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరు లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో ఏర్పాటు చేస్తున్న పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాటు పనులను మంత్రి సవిత శనివారం పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు పనులు ఎంతవరకూ వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. ఆదివారం మధ్యాహ్ననికే విగ్రహాన్ని సిద్ధం చేయాలని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులకు సూచించారు. అనంతరం స్మృతివనం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభ స్థలి ఏర్పాట్లను కూడా పరిశీలించారు. పొట్టి శ్రీరాముల విగ్రహావిష్కరణకు ప్రజలు భారీ ఎత్తున తరలి రానున్నారని, ఏర్పాట్లలో అలసత్వం చూపొద్దని దిశా నిర్దేశం చేశారు. ఎవ్వరికీ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సవిత స్పష్టంచేశారు. సాధారణ, వీఐపీ గ్యాలరీల ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్ నామకరణంతో 58 అడుగుల ఎత్తు మేర ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అమరజీవి 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను, త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఈ నెల 16వ తేదీన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు పాల్గొనబోతున్నారన్నారు. బీసీ ఆత్మ గౌరవం నిలిపేలా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందని మంత్రి సవిత స్పష్టం చేశారు. రూ.3 లక్షల విరాళాలు తుళ్లూరులో ఏర్పాటు చేస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాటుకు ముగ్గురు ఆర్యవైశ్య సామాజి వర్గీయులు రూ.లక్ష చొప్పున రూ.3 లక్షలను మంత్రి సవితకు అందజేశారు. విరాళాలు అందజేసిన కొత్తూరు గంగాధర్, నాగుబండి ప్రకాశ్ రావు, కె.వెంకటేశ్వరరావును మంత్రి సవిత అభినందించారు. అనంతరం శ్రీమద్భగవద్గీత హ్యాండ్ బుక్ ను మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల పరిస్కారం కోసం పోరాటాలకు సహకరించండి

### నంద్యాల లో ఇంటింటికి సిపిఐ



నేటి శుభోదయ నంద్యాల :నంద్యాల జిల్లా ప్రతినిధి :సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ రోజు సాయంత్రం టెక్కే ఏరియా లో డోర్ టూ డోర్ కరపత్రాలు పంచి విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మురళీధర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి,ఇాxుఖజ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు,మహిళా సమాఖ్య నాయకురాలు సుశీలమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరినాథ్, సిపిఐ నంద్యాల పట్టణ నాయకులు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.లి

## నగిరి కరియా మాణిక్య స్వామి దేవాలయం



నేడు శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి.:సాయంత్రం ఊంజల సేవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అనేకమంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిటిడి ఇన్స్పెక్టర్ రమణ వెంకటమణి బాబు మురళి ముత్తయ్య పాల్గొన్నారు‹ ఒక్క రూపాయకే భోజనం :గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలు..ఆర్థిక సహాయ సహకారాలు.. ఒక్క రూపాయికే కడుపు నిండా కమ్మని భోజనం అందించడం అద్భుతం,ఎంతో మందికి ఆదర్శ ప్రాయమని అభినందించిన నంద్యాల బ్లడ్ నిర్వాహకులు బ్లడ్ అచ్చు..

## గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవా



నేటి శుభోదయ నంద్యాల : నంద్యాల జిల్లా ప్రతినిధి నంద్యాల నియోజకవర్గంలోని గడిచిన నాలుగు నెలల నుండి నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త కార్యక్రమాలు,ఆర్థిక సహాయ సహకారాలు,కౌలు రైతులను ఆదుకోవడం, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల 2000 వేల ఆర్థిక సాయం అందించడం,నిరుద్యోగులకు నిరుద్యోగ వికాస భృతి అందించడం,జర్నలిస్టులకు ఆర్థిక భరోసా, ఒక రూపాయికే పుల్కాలు,కలర్ రైస్, కర్రీ, ఒక్క రూపాయికే జొన్న రొట్టె,పప్పు, ఒక్క రూపాయికే కడుపు నిండా కమ్మని భోజనం అందించడం లాంటి పలు సేవా కార్యక్రమాలకు గడిచిన నాలుగు నెలల నుండి తాను గమనిస్తున్నానని ఈరోజు తన సొంత పనిమీద వెళుతూ ఒక్క రూపాయికే భోజనం అందిస్తున్న గోళ్ళ రాజేష్ ఫుడ్ పాయింట్ వద్దకు వచ్చినటువంటి నంద్యాల బ్లడ్ నిర్వహకులు బ్లడ్ అచ్చు మరియు వారి సిబ్బంది ఒక్కరుపాయికే భోజనం అందిస్తున్నటువంటి విషయం తెలుసుకొని చాలా సంతోషం వ్యక్తం చేశారు.అక్కడ భోజనం చేస్తున్న కొంతమందితో స్వయంగా బ్లడ్ అచ్చు మాట్లాడి వారు భోజనం బాగుందని చాలా రుచిగా ఉందని చెప్పడంతో బ్లడ్ అచ్చు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నంద్యాల బ్లడ్ నిర్వహకులు బ్లడ్ అచ్చు మాట్లాడుతూ నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్ గా ఉన్న నేపథ్యంలో ఎంతో మంది తమ సొంత పనుల నిమిత్తం నంద్యాల కి వస్తుఉంటారు అటువంటి వారికి కేవలం ఒక్క రూపాయి కమ్మని కడుపునిండా భోజనం అందించడం చాలా సంతోషకరమని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో ఇప్పటికే గోళ్ళ రాజేష్ 4 నెలల నుండి నిరంతరంగా కొనసాగించడం చాలా అభినందించ తగ్గ విషయమని, ఇది సేవా కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని బ్లడ్ అచ్చు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్ బాషా, కలాం, నాగమ్మ, నంద్యాల బ్లడ్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు అకాల మరణంలి

### వైద్య విద్యార్థుల కొరకు జిఎస్ఎల్ మెడికల్ కళాశాలకు పార్థివ దేహం దానం


### ప్రెస్ క్లబ్ రూపకర్త మరణంతో శోకసముద్రంలో ది.గోకవరంప్రెస్ క్లబ్



గోకవరం–నేటిసుబోదయ. :గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతుపండు అకాల మరణం పొందారు. కుటుంబ సభ్యులతో పాటు, గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు శోక సముద్రంలో మునిగారు. శుక్రవారం రాత్రి ఆయన గుండెపోటుతో కన్నుమూశారు.పదిమందికి ఉపయోగపడాలనే తపన,సామాజిక స్పృహ కలిగిన పండు తాను మరణించినా తన ఆలోచనలను సజీవంగా ఉండేటట్టు చారిత్రకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తన మరణానంతరం వైద్య విద్యార్థుల పరిశోధన కోసం జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ కి అప్పగించాలని గతంలో కోరారు. ఆయన చివరి కోరిక మేరకు పండు భౌతిక కాయాన్ని రాజానగరం జిఎస్ఎల్ మెడికల్ కళాశాలకు కుటుంబ సభ్యులు, ప్రెస్ క్లబ్ వారు తరలించారు. తన ఆశయాన్ని పలువురు ప్రశంసించారు. 20 సంవత్సరాల సుదీర్ఘంగా పత్రికా రంగంలో సేవలు అందించిన పండు గోకవరంలో ప్రెస్ క్లబ్ స్థాపనకు ఎనలేని కృషి చేశారు. కొంతమంది సభ్యులను కలుపుకొని ప్రెస్ క్లబ్ రూపకల్పనతో పాటు, తన ఆలోచనలను ప్రగతి పదంలో నడిపించారు. ఆయన అకాల మరణంతో పండు కుటుంబ సభ్యులకే కాకుండా, గోకవరం ప్రెస్ క్లబ్ పెద్ద దిక్కును కోల్పోవడం జరిగింది. పండు పార్థివ దేహాన్ని చూసేందుకు వందలాదిగా ఆయన స్వగృహానికి జనం వచ్చారు. జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, గోకవరం సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు దాసరి తమ్మన దొర, మాజీ జెడ్పిటిసి వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుల్లా ఏడుకొండలు తదితరులు ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. పండు అకాలమరణం ప్రెస్ క్లబ్ కు తీరని లోటని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కర్రి శివ రామకృష్ణ భావోద్వేగానికి గురయ్యారు.

# ఇంజినీరింగ్ ఎగుమతుల జోరు






కోల్‌కతా: జనవరి నెలలో ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు 7 శాతం పెరిగి 9.42 బిలియన్ డాలర్లుగా (రూ.82వేల కోట్లు) ఉన్నట్టు 'ఇంజినీరింగ్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి' (ఈఈపీసీ) ప్రకటించింది. ముఖ్యంగా అమెరికాకు 18 శాతం అధికంగా 1.62 బిలియన్ డాలర్ల (రూ.14వేల కోట్లు) విలువైన ఇంజినీరింగ్ ఎగుమతులు జరిగినట్టు తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య కాలంలో మొత్తం ఇంజినీరింగ్ ఎగుమతులు క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చి చూస్తే 10 శాతం ఎగసి 97 బిలియన్ డాలర్లకు (రూ.8.43 లక్షల కోట్లు) చేరినట్టు ఈఈపీసీ వెల్లడించింది. ఈ కాలంలో యూఎస్‌కు ఇంజినీరింగ్ ఎగుమతులు 9 శాతం పెరిగి 15.60 బిలియన్ డాలర్లుగా (రూ.1.37 లక్షల కోట్లు) ఉన్నట్టు తెలిపింది. ముఖ్యంగా యూఏఈకి ఎగుమతుల్లో పటిష్ట వృద్ధి నమోదైంది. జనవరిలో 56 శాతం పెరిగి 610 మిలియన్ డాలర్లకు చేరగా.. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జనవరి మధ్యకాలంలో చూసినా 45 శాతం ఎగసి 6.87 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఈఈపీసీ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జర్మనీ, మెక్సికో, టర్కీ, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, జపాన్, నేపాల్, బంగ్లాదేశ్‌లకు జనవరి నెలలో ఇంజినీరింగ్ ఎగుమతులు పెరిగాయి. అదే సమయంలో యూకే, సౌదీ అరేబియా, మలేషియా, చైనా, ఇటలీ, స్పెయిన్‌లకు తగ్గాయి. జనవరి నెలకు దేశ మొత్తం వస్తు ఎగుమతుల్లో ఇంజినీరింగ్ ఉత్పత్తుల వాటా 25.86 శాతంగా ఉంది.

సవాళ్ల మధ్య రాణించిన ఎగుమతులు..

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకుతోడు వాణిజ్య రక్షణాత్మక ధోరణులు కొనసాగుతున్న తరుణంలోనూ దేశ ఇంజినీరింగ్ రంగం ఎగుమతుల పరంగా బలమైన వృద్ధిని చూపించినట్టు ఈఈపీసీ పేర్కొంది. అయితే, అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో వస్తున్న మార్పులు దేశ వ్యాపార సంస్థలపై అసాధారణ స్థాయిలో ఒత్తిళ్లను పెంచే ప్రమాదం లేకపోలేదని ఈఈపీసీ ఇండియా ఛైర్మన్ పంకజ్ చద్దా పేర్కొన్నారు. కార్మిక శాఖ పరిధిలో పనిచేసే ఈఈపీసీ ఇండియా.. ఎగుమతులను సులభతరం చేయడంతోపాటు, ఎంఎస్ఎంఈలు ప్రమాణాలను పెంచుకోవడానికి, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో అనుసంధానం కావడానికి సేవలు అందిస్తుంటుంది. యూఎస్ తాజా టారిఫ్‌లు రానున్న రోజుల్లో ఎగుమతిదారులు ఎదుర్కోనున్న సవాళ్లను తెలియజేస్తున్నట్టు ఈఈపీసీ ఛైర్మన్ చద్దా పేర్కొన్నారు. ఎగుమతిదారులు పోటీతత్వాన్ని కొనసాగించేందుకు రుణ సాయం, టెక్నాలజీ పరంగా ప్రభుత్వం నుంచి మద్దతు కొనసాగాల్సి ఉందన్నారు.

# ఈ ఏడాదే భారత్‌లోకి చిన్న ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ



స్వీడిష్ లగ్జరీ కార్ల దిగ్గజం వోల్వో తమ చిన్న ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఈఎక్స్30ని ఈ ఏడాదే భారత మార్కెట్లో ప్రవేశపెట్టే యోచనలో ఉంది. దేశీయంగా ఏటా ఒక ఎలక్ట్రిక్ కారును ప్రవేశపెట్టాలనే వ్యూహానికి అనుగుణంగా దీన్ని తీసుకురానున్నట్లు సంస్థ ఎండీ జ్యోతి మల్హోత్రా తెలిపారు. మిగతా కార్లలాగానే ఈ వాహనాన్ని బెంగళూరు ప్లాంటులో అసెంబుల్ చేసి విక్రయించాలని భావిస్తున్నామని, ప్రస్తుతం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఓ కొత్త సెగ్మెంట్ సృష్టించడం ద్వారా ఇది దేశీయంగా ఈవీల వినియోగం మరింతగా పెరిగేందుకు ఉపయోగపడగలదని మల్హోత్రా చెప్పారు. గతేడాది తాము భారత్‌లో విక్రయించిన ప్రతి నాలుగు కార్లలో ఒకటి ఎలక్ట్రిక్‌దని ఆయన వివరించారు. ఈ విభాగంలో ఎక్స్‌సీ40, సీ40 అని తమకు రెండే కార్లు ఉన్నప్పటికీ వీటి అమ్మకాలు తమ మొత్తం కార్ల విక్రయాల్లో దాదాపు పాతిక శాతానికి చేరినట్లు మల్హోత్రా చెప్పారు. ప్రస్తుతం మాస్ మార్కెట్ విభాగంలో ఎలక్ట్రిక్ కార్ల వినియోగం రెండు శాతంగానే ఉన్నప్పటికీ లగ్జరీ సెగ్మెంట్లో 6-7 శాతంగా ఉన్నట్లు వివరించారు. 2030 నాటికి అంతర్జాతీయంగా 90-100 శాతం ఆదాయాలను ఎలక్ట్రిక్ కార్ల నుంచే ఆర్జించాలనే లక్ష్యం దిశగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం..ఇది 427 హెచ్‌పీ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కేవలం 3.6 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. %జుశ%30 రెండు బ్యాటరీ వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. 51 కిలోవాట్ల లిథియం-ఐరన్-ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్‌పీ) బ్యాటరీ, 69 కిలోవాట్ల నికెల్-మాంగనీస్-కోబాల్ట్ (ఎన్ఎంసీ) బ్యాటరీలో వస్తుంది. గరిష్టంగా అధిక సామర్థ్యం ఉన్న బ్యాటరీ వేరియంట్ ఒకసారి ఛార్జ్ చేస్తే 474 కి.మీ వరకు ప్రయాణిస్తుంది.



# కార్మిక శక్తిలో 70 శాతం మహిళలే

## 2047 నాటికి వికసిత్ భారత్ సాధిస్తాం

## కేంద్ర కార్మిక శాఖ సెక్రటరీ సుమిత



న్యూఢిల్లీ: 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన దేశం) లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సుమితా ద ా ( ఎ ా ప్రకటించారు. అప్పటికి శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని 70 శాతానికి పెంచనున్నట్టు చెప్పారు. సేవల రంగంలో మహిళల ప్రాతినిధ్యంపై సీఐఐ నిర్వహించిన సదస్సులో భాగంగా ఆమె మాట్లాడారు.కొన్ని రంగాల్లో మహిళలు మరింత పెద్ద ఎత్తున పాలుపంచుకునేందుకు గొప్ప అవకాశాలున్నట్టు చెప్పారు. జాతీయ విద్యా విధానం కింద మహిళల విద్యార్హతల పెంపుపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. మహిళల ఆధ్వర్యంలోని స్టార్టప్‌లు, సంస్థలకు వెంచర్ క్యాపిటల్ మద్దతుకు పిలుపునిచ్చారు. "మహిళా వ్యాపారవేత్తలకు వెంచర్ క్యాపిటల్ మద్దతు ఎంతో కీలకం. వారు నాయకులుగా మారేందుకు, నిర్ణయాలు తీసుకునేందుకు మార్గదర్శకం అవసరం"అని సుమిత దావ్రా పేర్కొన్నారు.

వివక్ష ..

శ్రామికశక్తిలో మరింత మంది మహిళలు భాగస్వాములు కాకుండా వివక్ష వారిని అడ్డుకుంటున్నట్టు సుమితా దావ్రా పేర్కొన్నారు. వేతనం, నాయకత్వ బాధ్యతల్లో, ఉద్యోగ భద్రతలో అసమానతలు ఉన్నట్టు చెప్పారు. అయితే గడిచిన ఆరేళ్లలో ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల పాత్ర పెరిగినట్టు చెప్పారు. అలాగే, విద్యావంతులైన మహిళలు ఉద్యోగాల్లో చేరడంలో, స్థిరమైన ఆర్జనలోనూ పురోగతి ఉన్నట్టు వివరించారు. "టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాలతోపాటు తయారీలోనూ మహిళలు రాణిస్తుండడాన్ని చూస్తున్నాం. మహిళలకు సంబంధించి వర్కర్ పాపులేషన్ రేషియో (డబ్ల్యూపీఆర్) గత ఆరేళ్లలో రెట్టింపైనట్టు డేటా తెలియజేస్తోంది"అని సుమితా దావ్రా చెప్పారు.

హిందుస్థాన్ జింక్‌లో 30 శాతం మహిళలే

2030 నాటికి తమ కంపెనీ ఉద్యోగుల్లో 30 శాతం మహిళలే ఉండాలన్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఉన్నట్టు వేదాంత గ్రూప్ కంపెనీ హిందుస్థాన్ జింక్ (హెచ్‌జెడ్ఎల్) ప్రకటించింది. ప్రస్తుతం హిందుస్థాన్ జింక్ ఉద్యోగుల్లో మహిళలు 25% ఉన్నారు.




# సంపన్న భారతం!

## 2024లో 6 శాతం పెరిగిన మిలియనీర్లుబీ 85,698కి చేరిక

## 191 మంది బిలియనీర్లు

## నైట్ ఫ్రాంక్ 'వెల్త్ రిపోర్ట్ 2025'లో వెల్లడి



న్యూఢిల్లీ: సంపద సృష్టి దన్నుతో దేశీయంగా కుబేరుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.2024లో 10 మిలియన్ డాలర్లకు పైగా సంపద ఉన్న వ్యక్తుల (హెచ్ఎన్‌డబ్ల్యుఐ) సంఖ్య 6 శాతం పెరిగి 85,698కి చేరింది. 2028 నాటికి ఇది 93,753కి చేరుతుందని అంచనా. ఇక అపర కుబేరుల్లాంటి బిలియనీర్ల సంఖ్య మరో 26 పెరిగి 191కి చేరింది. 2019లో బిలియనీర్ల సంఖ్య 7గా ఉండేది.

నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన 'ది వెల్త్ రిపోర్ట్ 2025'లో ఈ అంశాలు వెల్లడయ్యాయి. హెచ్ఎన్‌డబ్ల్యూఐల జనాభా పెరుగు తుండటమనేది దీర్ఘకాలికంగా పటిష్టమైన ఆర్థిక వృద్ధి, పెట్టుబడులకు అవకాశాలు పెరుగు తుండటం, లగ్జరీ మార్కెట్ విస్త రిస్తుండటం తదితర అంశాలను సూచిస్తోందని నివేదిక పేర్కొంది. భారతీయ బిలియనీర్ల మొత్తం సంపద సుమారు 950 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. ఈ విషయంలో అమెరికా (5.7 ట్రిలియన్ డాలర్లు), చైనా (1.34 ట్రిలియన్ డాలర్లు) తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. హెచ్ఎన్‌డబ్ల్యూఐల విషయంలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. అమెరికా (9,05,413 మంది) అగ్రస్థానంలో, చైనా (4,71,634 మంది), జపాన్ (1,22,119 మంది) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. అంతర్జాతీయంగా చూస్తే 3.7 శాతం మంది హెచ్ఎన్‌డబ్ల్యూఐలు భారత్‌లో ఉన్నారు. 'ఎంట్రప్రెన్యూర్‌షిప్, కొత్త పరిశ్రమల దన్నుతో భారత్‌లో హెచ్ఎన్‌డబ్ల్యూఐల సంఖ్య అసాధారణంగా వృద్ధి చెందుతోంది. దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను, ఆర్థికంగా ఒడిదుడుకులను తట్టుకుని నిలబడగలిగే సామర్థ్యాలను దేశీయంగా పెరుగుతున్న సంపద సూచిస్తోంది' అని నైట్ ఫ్రాంక్ ఇండియా సీఎండీ శిశిర్ బైజల్ తెలిపారు.

### హ్యాండ్‌బ్యాగ్‌లపై మక్కువ ..

రియల్ ఎస్టేట్ నుంచి గ్లోబల్ ఈక్విటీల వరకు సంపన్నుల పెట్టుబడుల ధోరణులు కూడా మారుతున్నాయి. ఇందుకు సంబంధించిన నైట్ ఫ్రాంక్ లగ్జరీ ఇన్వెస్ట్‌మెంట్ ఇండెక్స్ (కేఎఫ్ఎల్ఐఐ) ప్రకారం గతేడాది అయిదు సాధనాలకు మాత్రమే డిమాండ్ నెలకొంది. అభిరుచులను బట్టి సంపన్నులు పెట్టుబడులు పెట్టే 10 సాధనాలను (లగ్జరీ కలెక్టబుల్స్) ఈ సూచీ మదింపు చేస్తుంది. దీని ప్రకారం లగ్జరీ హ్యాండ్ బ్యాగ్‌ల ధరలు 2.8 శాతం పెరగ్గా, ఆభరణాలు 2.3 శాతం, నాణేలు 2.1 శాతం, వాచీలు 1.7 శాతం, క్లాసిక్ కార్లు 1.2 శాతం పెరిగాయి. లగ్జరీ పెట్టుబడి సాధనంగా ఉండే ఆర్ట్ ధరలు అత్యధికంగా 18.3 శాతం పడిపోయాయి.

2023లో రెండంకెల స్థాయిలో వృద్ధి చెందిన ఈ విభాగంలో ధరలు, ప్రస్తుతం కోవిడ్-19 సంక్షోభ స్థాయి కన్నా దిగువకు తగ్గిపోయాయి. ఇక వైన్ రేట్లు 9.1 శాతం, ఫర్నిచర్ ధరలు 2.8 శాతం, రంగుల డైమండ్లు 2.2 శాతం తగ్గాయి. అరుదైన విస్కీ రేట్లు 9 శాతం క్షీణించాయి. 2022 వేసవి నాటి గరిష్ట స్థాయి నుంచి 19.3 శాతం పడిపోయాయి. లగ్జరీ కలెక్టబుల్స్ దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లకు మెరుగైన రాబడులు అందించినట్లు నైట్ ఫ్రాంక్ గ్లోబల్ హెడ్ (రీసెర్చ్) లియామ్ బెయిలీ తెలిపారు. 'వీటిలో 2005లో 1 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టి ఉంటే, కేఎఫ్ఎల్ఐఐ ప్రకారం వాటి విలువ ప్రస్తుతం 5.4 మిలియన్ డాలర్లుగా ఉండేది. అదే మొత్తాన్ని ఎస్అండ్‌పీ 500లో ఇన్వెస్ట్ చేసి ఉంటే 5 మిలియన్ డాలర్లే అయ్యేది' అని పేర్కొన్నారు.


### దేశీయంగా

లగ్జరీ ఇళ్లలో ఢిల్లీ టాప్.. లగ్జరీ హౌసింగ్ సెగ్మెంట్‌లో ఢిల్లీ, బెంగళూరులో రేట్లు గణనీయంగా పెరిగాయి. ఇందుకు సంబంధించిన ప్రైమ్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ ఇండెక్స్ (పీఐఆర్ఐ) 2023తో పోలిస్తే 2024లో 3.6 శాతం పెరిగింది. దీని ప్రకారం విలాసవంతమైన నివాస గృహాల ధరలు 6.7 శాతం పెరగడంతో అంతర్జాతీయంగా టాప్ 100 నగరాల్లో ఢిల్లీ 37వ స్థానం నుంచి 18వ స్థానానికి ఎగబాకింది. బెంగళూరు 59వ ర్యాంకు నుంచి 40వ ర్యాంకుకు పెరగ్గా, ముంబై మాత్రం 13 ర్యాంకులు తగ్గి 21 స్థానానికి పడిపోయింది. అంతర్జాతీయ స్థాయిలో 18.4 శాతం రేట్ల వృద్ధితో సియోల్ అగ్రస్థానంలోనూ, మనీలా (17.9 శాతం), దుబాయ్ (16.9 శాతం) వరుసగా రెండు, మూడు స్థానాల్లోనూ ఉన్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, లగ్జరీ ప్రాపర్టీలకు డిమాండ్ దన్నుతో హై-ఎండ్ రియల్ ఎస్టేట్ విభాగంలో ఈ నగరాలు ఆకర్షణీయంగా మారడాన్ని తాజా ర్యాంకులు సూచిస్తున్నట్లు బైజల్ తెలిపారు.



# మైక్రోసాఫ్ట్ డౌన్..

## ఇమెయిల్, యాప్ లు వాడే వాళ్లకు తీవ్ర ఇబ్బందులు



: మైక్రోసాఫ్ట్ మరోసారి డౌన్ అయింది. దీని కారణంగా పెద్ద సంఖ్యలో వినియోగదారులు తీవ్రసమస్యలను ఎదుర్కొంటున్నారు. దాదాపు ఏడు నెలల క్రితం గతేడాది జూలైలో మైక్రోసాఫ్ట్ అంతరాయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఈసారి కంపెనీ మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్, మైక్రోసాఫ్ట్ 365, ఇతర సర్వీసులలో అంతరాయం సమస్య వేలాది మంది వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసింది. మైక్రోసాఫ్ట్ పని చేయక పోవడంతో వినియోగదారులు ఇమెయిల్ అకౌంట్లలోకి లాగిన్ అవ్వడంలో.. మైక్రోసాఫ్ట్ యాప్‌లను ప్రాసెస్ చేయడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. 37,000 కంటే ఎక్కువ మంది వినియోగదారులు మైక్రోసాఫ్ట్ అవుట్ లుక్ ను ఉపయో గించలేకపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదులు చేశారు. అయితే 24 000 మంది వినియోగదారులు మైక్రోసాఫ్ట్ 365 సర్వీసును ఉపయోగిం చలేక పోతున్నామని ఫిర్యాదులు చేశారు. ఇది మాత్రమే కాదు, కొంతమంది మైక్రోసాఫ్ట్ టీమ్స్ ను యాక్సెస్ చేయడంలో కూడా సమ స్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం కారణంగా, చికాగో, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్‌లలో నివసించే వినియోగదారులు తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అంతరాయం తర్వాత వినియోగదారులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో కంపెనీకి ఫిర్యాదు చేయడం మొదలు పెట్టారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులకు కంపెనీ స్పందించింది. ఈ అంత రాయం సమస్య త్వరలో పరిష్క రించబడుతుందని వినియోగదారులకు హామీ ఇచ్చింది. వినియోగదారుల ఫిర్యా దులు పేరుకుపోవడంతో.. ఆ కంపెనీ అంతరాయానికి కారణాన్ని గుర్తించామని పేర్కొ ంటూ మరొక పోస్ట్ చేసింది. సమ స్యకు కారణమైన కోడ్‌ను తీసివేశామని.. తమ టెక్నికల్ టీం ఇప్పుడు రికవరీ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని తెలిపింది. చాలా సేవలు తిరిగి ప్రారంభం అయ్యాయని కంపెనీ ధృవీకరించింది.

### జూలై 2024లో ఏం జరిగింది?

గతేడాది జూలైలో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్‌లో సమస్య కారణంగా ప్రపంచ వ్యవస్థ నిలిచిపోయింది. దీని కారణంగా భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాలలో కూడా కంపెనీల సేవలకు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా విని యోగ దారు లు తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసి వచ్చి ంది. కంపెనీలు విమా నాలను రద్దు చేయా ల్సి వచ్చింది. దీంతో విమా నయాన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఇది మాత్ర మే కాదు, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సర్వర్ కూడా పనిచేయడం ఆగి పోయింది. ఐటి రంగం కూడా కుప్పకూలింది.

సంపాదకీయం

# మిగిలిన ప్రశ్నలు ముగిసిన యుద్ధం,

'మన తోబుట్టువుల, కుమార్తెల సిందూరాన్ని తుడిచివేసిన పర్యవసానమేమిటో నేడు ప్రతి ఉగ్రవాదికి, ప్రతి ఉగ్రవాద సంస్థకు తెలిసివచ్చింది. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక పేరు కాదు, కోట్లాది భారతీయుల మనోభావాలకు ప్రతిబింబం'... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం రాత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలోని మాటలవి. భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఆపరేషన్ సిందూర్‌లో ఒక విరామం మాత్రమేనని దేశ ప్రజలు విశ్వసించేలా చేసేందుకు ఆయన ప్రయత్నించారు. మోదీ స్వాభావిక వాక్చాతుర్యం, శ్రోతలను సమ్ముగ్ధం చేసే మాటకారితనం ఆ ప్రసంగంలో బాగా కనిపించాయి.
ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న పాకిస్థాన్‌కు భారీ నష్టాన్ని కలిగించడంలో ఆపరేషన్ సిందూర్ సఫలమయిందని మోదీ అన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ ప్రాతిపదికన కొత్త లక్ష్మణ రేఖలు నిర్దేశిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వంతో చర్చలు ఉగ్రవాదం, ఆక్రమిత కశ్మీర్‌పైన మాత్రమే జరుగుతాయని ప్రధానమంత్రి ప్రకటించారు. ఇస్లామాబాద్ పాలకులు అణ్వస్త్రాల బూచిని చూపుతూ పాల్పడుతున్న బ్లాక్ మెయిల్‌కు భారత్ బెదరదు, జడవదు అని, మళ్లీ రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తే కఠినంగా ప్రతిస్పందించేందుకు భారత సైన్యం సదా యుద్ధ సన్నద్ధమై ఉందని నరేంద్రమోదీ హెచ్చరించారు. ఒకపక్క, ఇక్కడ, ఇలా, భారత రాజకీయాల శక్తిమంతుడు తాను పాకిస్థాన్‌ను కాళ్ళబేరానికి రప్పించాకనే కాల్పుల విరమణ జరిగిందంటూ టీవీలో ప్రసంగిస్తుండగానే అక్కడ వేలమైళ్ళ దూరంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ కథనానికి వరుస తూట్లుపొడిచాడు. తాను, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో తీవ్ర ప్రయత్నాలు చేసి దక్షిణ ఆసియాలోని రెండు అణ్వస్త్ర రాజ్యాలను కాల్పుల విరమణకు ఒప్పించామని ట్రంప్ పేర్కొన్నారు.
ప్రపంచ మీడియా పతాక శీర్షికల్లో ఉండేందుకు మోదీ కంటే ఎక్కువగా ట్రంప్ ఆరాటపడడం గత కొద్ది రోజుల్లో ఇది మూడోసారి. కాల్పుల విరమణకు అంగీకరించినట్టు భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాలు ప్రకటించకముందే ట్రంప్ ఆ విషయాన్ని తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. మరి కొద్ది గంటల్లోనే, భారత్, పాకిస్థాన్‌లకు నచ్చచెప్పేందుకు అమెరికా ప్రభుత్వం రాత్రికి రాత్రి చేసిన ప్రయత్నాల గురించి సవివరంగా ట్వీట్ చేశారు. కశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు తాను మధ్యవర్తిత్వం నెరపుతానని కూడా ఆయన ప్రతిపాదించారు. మే 12న వైట్ హౌజ్‌లో మీడియా రోజువారీ గోష్ఠిలో ట్రంప్ ఆశువుగా చేసిన వ్యాఖ్యలు ఇంటా బయటా అసాధారణ వ్యక్తిలా వ్యవహరించే ప్రధాని మోదీని చిన్నబుచ్చేవిగా ఉన్నాయి. భారత్, పాకిస్థాన్‌లతో వాణిజ్య సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తామని ఉభయ దేశాల ప్రధానమంత్రులకు గద్దించి చెప్పడం ద్వారా ఈ ఘర్షణ నుంచి విరమించుకునేలా చేశామని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇలా ట్రంప్ తనను వెంటాడడం కొనసాగుతుండడంతో సర్వత్రా తనకు ప్రచారాన్ని, ప్రాధాన్యాన్ని పొందడంలో అనితరసాధ్యుడైన మోదీ, ఇప్పుడు ఆ విషయంలో ఇబ్బందుల్లో పడ్డారు! భారత్ పాకిస్థాన్‌ల మధ్య సైనిక ఘర్షణలు తమ ప్రయత్నాల వల్లనే నిలిచిపోయానని అమెరికా ఘనంగా చెప్పుకున్న అంశాన్ని, కశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు తాను మధ్యవర్తిత్వం నెరపుతానన్న ట్రంప్ ప్రతిపాదనను ప్రధాని మోదీ తన ప్రసంగంలో మాట మాత్రంగానైనా స్పృశించకుండా యథావిధిగా తన ఉద్వేగపూరితమైన ప్రసంగంలో ప్రజలను ముంచెత్తారు. పాకిస్థాన్ నాయకులు తమ ప్రసంగాల్లో అమెరికా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలుపగా, ఆమెరికా ఉనికిని భారత్ కనీసమాత్రంగానైనా అంగీకరించలేదు. భారతీయ ఆడపడుచుల నుదుటి 'సిందూరం'ను ఉగ్రవాదులు తుడిచేశారని మోదీ తన ప్రసంగంలో పదే పదే ప్రస్తావించడం ద్వారా ప్రజల్లో భావోద్వేగాలను పురిగొల్పారు.
అమెరికా వ్యాఖ్యలు, వాటిపై నరేంద్ర మోదీ మౌనం వహించడం ప్రతిపక్షాలకు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించేందుకు వీలు కల్పించింది.
ప్రధానమంత్రిని 'విశ్వగురు'గా ఆరాధిస్తున్న భారతీయ జనతా పార్టీ శ్రేణులను ఈ పరిణామం కలవరపరుస్తోంది. మోదీ తన విదేశీ పర్యటనలలోను లేదా భారత్ పర్యటనకు వచ్చిన అంతర్జాతీయ నాయకులను ప్రేమపూర్వకంగా ఆలింగనం చేసుకోవడం లేదా అభినందనపూర్వకంగా వారి వెన్నుచరచడం పరిపాటి. అలాంటిది ఇప్పుడు ట్రంప్ ఆయన్ను, పాకిస్థాన్ ప్రధానమంత్రిని సమరీతిలో గౌరవించడం, ఇరువురినీ ఒకే నాణేనికి బొమ్మా బొరుసులాగా పేర్కొనడం ద్వారా మోదీని తీవ్ర ఇబ్బందికి లోను చేశారు. ట్రంప్ తీరుతో మోదీ ప్రతిష్ఠ దెబ్బతిన్నది. విధేయ మీడియా, సామాజిక మాధ్యమాల శ్రేణులు ఎంతగా ప్రయత్నించినప్పటికీ జరిగిన నష్టాన్ని భర్తీచేయడం అసాధ్యంగా ఉన్నది.
ఆకస్మికంగా, అనూహ్యంగా అమలు జరిగిన కాల్పుల విరమణను యుద్ధోన్మాదులు హర్షించలేకపోయారు. యుద్ధం చుట్టూ బీజేపీ నిర్మిస్తూవచ్చిన దేశభక్తియుత, ఉద్వేగపూరిత వాతావరణాన్ని ఒక్కసారిగా ఛిద్రంచేసిన నిర్ణయమది. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే అవకాశం వ్యర్థమయిందని వారి బాధ. ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా తీవ్రమయ్యేందుకు వారు ఎంతగా ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదు. పహల్గాం ఊచకోతలకు ప్రతీకారంగా భారత్, పాకిస్థాన్‌ల మధ్య రగుల్కొనే సైనిక ఘర్షణల గురించి ఈ యుద్ధోన్మాదులు అసాధారణ ఊహలు చేశారు. భారత సైనిక దళాలు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకుంటాయని, బంగ్లాదేశ్‌ను విముక్తం చేసినట్లుగానే బలూచిస్థాన్‌ను పాకిస్థాన్ శృంఖలాల నుంచి విడిపిస్తాయని వారు ఆశించారు. కానీ, ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టాలు వాటిల్లాయని నిరూపించే గట్టి సాక్ష్యాధారాలు ఏవీ ప్రజల దృష్టికి రాలేదు. పైగా పాకిస్థాన్‌ను చావుదెబ్బకొట్టే అవకాశం వచ్చినా కూడా, అంతలోగానే అమెరికా ఒత్తిడికి మోదీ ప్రభుత్వం లొంగిపోయి కాల్పుల విరమణకు అంగీకరించిందనే అభిప్రాయం ప్రజలకు కలిగింది. ప్రధానమంత్రి వ్యవహరించిన తీరుపట్ల అసంతృప్తితో సామాజిక మాధ్యమాలలో ట్వీట్లు వెల్లువెత్తాయి. కాల్పుల విరమణను ప్రకటించిన విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి, ఆయన కుటుంబ సభ్యులకు వ్యతిరేకంగా కూడా పోకిరీ వ్యాఖ్యలు వెల్లువెత్తాయి. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పవిత్ర యుద్ధాన్ని ప్రారంభించాలని సంఖ్యానేకులు డిమాండ్ చేశారు. ఈ ధోరణులకు వ్యతిరేకంగా మే 13 రాత్రి మోదీ చాలా కఠినంగా మాట్లాడినప్పటికీ, ఆయన మాటలు వారి ఆవేశాన్ని తగ్గించలేకపోవచ్చు.
కశ్మీర్‌పై పాకిస్థాన్‌తో ఘర్షించడంలో ముందుకు సాగడంపై తమ మద్దతుదారుల ఆకాంక్షలు, అంచనాలను సహేతుకంగా ఉండేలా చేయడంలో ప్రధానమంత్రి, పాలక బీజేపీ చాలా కృషి చేయవలసిన అవసరమున్నది. తీవ్ర జాతీయవాద ఉన్మాదం లేదా దేశీయ రాజకీయాలలో తన ప్రభావ ప్రాబల్యాలు నిర్దేశించే విధానాలను అనుసరించడం వల్ల ఎదురయ్యే ప్రమాదాల గురించి ప్రధాని మోదీకి కచ్చితంగా తెలుసు. పాకిస్థాన్ సమీప భవిష్యత్తులో ఉగ్రవాద, సైనిక దుస్సాహసాలకు పాల్పడే అవకాశం లేదు కనుక భారత్‌కు తక్షణ సవాళ్లు దౌత్య రంగంలోనే ఎదురవుతాయి. అణుయుద్ధం కొద్దిలో తప్పిపోయిందని చెప్పడం ద్వారా కశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయ సమస్యగా చేసేందుకు ఇస్లామాబాద్ ప్రయత్నించి, సఫలమయ్యే అవకాశమున్నది. మే 7 అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు స్పష్టం చేస్తున్న ప్రధానాంశం ఒకటి ఉన్నది. అది: అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ ఉన్నందున పాత వ్యూహాత్మక నిశ్చితాలు ఏవీ ఇక చెల్లుబాటు కావు. అంతర్జాతీయ వ్యవహారాలలో తనను తాను ఒక స్వతంత్ర శక్తిగా పరిగణించుకుంటున్న ఇండియా తాత్కాలికంగా ప్రతికూలతలను ఎదుర్కోవలసి రావడం తప్పనిసరి. కశ్మీర్ వివాదంలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వాన్ని పాకిస్థాన్ మొదటి నుంచీ అంగీకరిస్తున్న దృష్ట్యా భారత్ సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవలిసి ఉంటుంది. ఈ వాస్తవాల దృష్ట్యా భారత్ దౌత్య వ్యూహాలు పటిష్ఠంగా ఉండాలి. అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రధానమంత్రి స్వయంగా చొరవ తీసుకోవాలి.

# ఖమేనీ అంతానికి... ఎందుకంత పంతం?

## సుప్రీం నేతతో అమెరికాది దశాబ్దాల వైరం



ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీతో అమెరికా వైరం దశాబ్దాల నాటిది. దీని మూలాలు ఇరాన్‌లో అపార చమురు నిక్షేపాల్లో దాగున్నాయి. 1950వ దశకంలో ఇరాన్ ప్రధాని మొహమ్మద్ మొసాదేగ్‌ను బ్రిటన్, అమెరికాలు 'ఆపరేషన్ బూట్' పేరుతో జరిగిన సైనిక తిరుగుబాటుతో గద్దె దించాయి. అంతకుముందు వరకు దశాబ్దాలు పరిపాలించిన రాజు మొహమ్మద్ రెజా పహ్లవీని మళ్లీ గద్దెనెక్కించాయి. కానీ అనూహ్యంగా కొంతకాలానికే రుహొల్లా ముసావీ ఖొమేనీ సారథ్యంలో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం తలెత్తింది. అనంతరం ఆయన మరణంతో అధికార పగ్గాలు ఖమేనీ చేతికొచ్చాయి. నాటినుంచీ అమెరికాకు ఆయన కొరకరాని కొయ్యగా తయారయ్యారు. పశ్చిమాసియాపై పెత్తనం చేయడానికి అమెరికా చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఖమేనీ తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. పశ్చిమాసియాను అమెరికాకు వ్యతిరేక శక్తిగా మార్చేందుకు అవిశ్రాంతంగా కృషిచేశారు. అమెరికా కుయుక్తులను తన రాజకీయ చాణిక్యంతో తుత్తునియలు చేశారు. ఇరాన్‌కు తోడుగా పాలస్తీనా భూభాగంలో హమాస్‌ను, యెమెన్‌లో హూతీలను, లెబనాన్‌లో హెజ్‌'ల్లా ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ తన ఆధిపత్యాన్ని బలపర్చుకున్నారు. దాంతో ఖమేనీ ఆధిపత్యానికి గండికొట్టేందుకు అమెరికా శతథా ప్రయతి?నంచింది. ఇరాన్‌లో నిఘాను పెంచి సైబర్ దాడులు చేయించి, సున్నీలను రెచ్చగొట్టి తిరుగుబాటు లేవదీసి... ఇలా పలు రకాలుగా ప్రయతి?నంచి విఫలమైంది. ఖమేనీ పాలనకు చరమగీతం పాడేందుకు అమెరికా ఎన్నోసార్లు కోవర్ట్ ఆపరేషన్లు కూడా చేసింది. వాటికి సంబంధించిన ఆధారాలు లభించిన ప్రతిసారీ తనకేం సంబంధం లేదని బుకాయించింది. ఇస్లామిక్ విప్లవం వేళ 1979లో టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై విప్లవకారులు దాడిచేసి పలువురు దౌత్యవేత్తలు, సిబ్బందిని బంధించారు. వాళ్లను విడిపించేందుకు అమెరికా విశ్వప్రయత్నంచేసింది. ఆ విప్లవం తర్వాత ఇరాన్‌లో ఏర్పడిన మత రాజ్యాన్ని అస్థిరపరిచేందుకు అమెరికా స్థానిక తిరుగుబాటుదారులకు సాయపడింది. ముజాహిదీన్--ఇ--ఖల్ఫ్ (ఎంఈకే)కు ఆర్థికసాయం చేసింది. సున్నీ ఉగ్రవాద సంస్థ జూన్‌దుల్లాకు అండదండలు అందించింది. ఇరాన్ ప్రభుత్వ నేతలు, కార్యాలయాలపై దాడులకు ఉసిగొల్పింది. మతపాలకుల పరువు పోగొట్టేందుకు పుకార్లను షికార్లు చేయించేది. అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేయించేది. ఇరాన్‌లో సైబర్, నిఘా ఆపరేషన్లనూ విస్తృతపరిచింది. అణు పరిశోధనలు కొనసాగకుండా తరచూ ఆటంకపరిచేది. ఈ విషయంలో అమెరికాకు ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసాద్ సైతం తనవంతు సాయం చేసింది.

# ఆవిష్కరణల కాంతిలో విశ్వమానవ ప్రగతి

తూర్పున ఉదయించే కాంతి రేఖలు మనకు ప్రతీ రోజూ నవశకానికి స్వాగతం పలుకుతుంది. తూర్పు దిక్కున అరుణారుణ కాంతులు మెల్లగా వ్యాపిస్తుంటే, అది కేవలం ప్రకృతి రమణీయమైన దృశ్యం మాత్రమే కాదుబీ మానవజాతి అనంతమైన ప్రగతి పథానికి అది శుభసూచకం. కాంతి కేవలం ఒక భౌతిక దృగ్విషయం మాత్రమే కాదు. ఇది నూతన ఆలోచనలకు, ఊహలకు, సృజనాత్మక ఆవిష్కరణలకు ఊపిరినిచ్చే ఒక అక్షయ శక్తి. కాంతి, ఈ విశ్వంలోని ప్రాథమిక శక్తి, కేవలం మన కంటికి గోచరించే ప్రకాశం కాదు. ఇది శాస్త్ర, సాంకేతిక, వైద్య, వ్యవసాయ, సమాచార, పర్యావరణ రంగాలలో ఊహించని విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, పేదరికం, అసమానత్వం, ఆహార కొరత, వాతావరణ మార్పు వంటి పెను సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కాంతి ఆధారిత సాంకేతికతలు ఒక దిక్సూచిలా, ఒక ఆశాకిరణంలా పని చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం మే 16న జరుపుకునే అంతర్జాతీయ కాంతి దినోత్సవం మన జీవితాల్లో కాంతి ప్రాముఖ్యతను మరింత లోతుగా గుర్తుచేస్తుంది. 2025వ సంవత్సరం థీమ్ అయిన 'కాంతి, ఆవిష్కరణ, సమాజం' అనేది ఈ ప్రాముఖ్యతను మరింతగా విశదీకరిస్తుంది. కాంతి బహుముఖ ప్రజ్ఞను మన ముందుంచుతుంది. ఈ థీమ్ శాస్త్రీయ పరిశోధనల పురోగతి, సాంకేతిక ఆవిష్కరణల విశిష్టత, సమాజ సమగ్ర శ్రేయస్సును పెంపొందించడంలో కాంతి ఆధారిత సాంకేతికతల అనితరసాధ్యమైన పాత్రను నొక్కి చెబుతుంది. విభిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను %-% శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలను కాంతి శాస్త్రం, సాంకేతికత యునెస్కో లక్ష్యాలైన శాంతి, సమానత్వం, విద్యను ఎలా సాధించగలదో తెలిపే విభిన్న కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనమని స్ఫూర్తినిస్తుంది, ప్రోత్సహిస్తుంది. కేవలం ఒక శతాబ్దం క్రితం ఊహించలేని లేజర్ల ఆవిష్కరణ నుండి నేటి అత్యాధునిక క్వాంటమ్ టెక్నాలజీల వరకు, కాంతి శాస్త్రం మానవ మేధస్సు అద్భుతమైన విజయాలకు, పురోగతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్, టెక్నాలజీ సంవత్సరంతో కూడా అనుసంధానించబడి ఉండటం, ఈ అంశం సమకాలీన ప్రాముఖ్యతను మరింతగా చాటుతోంది. నేడు మానవ సమాజం అనేక సంక్లిష్టమైన, అంతర్లీన సవాళ్లను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పుల తీవ్రపరిణామాలు, ఆరోగ్య సంరక్షణలో అంతరాలు అసమానతలు, ప్రపంచవ్యాప్తంగా అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఉన్న అవరోధాలు కొన్ని ముఖ్యమైనవి. ఈ క్లిష్టమైన సవాళ్లను సమర్థవంతంగా స్థిరంగా అధిగమించడానికి కాంతి ఆధారిత ఆవిష్కరణలు ఒక శక్తివంతమైన సాధనంగా, ఒక ఆశాజనకమైన మార్గంగా ఆవిర్భవిస్తున్నాయి. శక్తిని మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేయడానికి వినియోగించడానికి నూతన, పర్యావరణ అనుకూల లైటింగ్ టెక్నాలజీలు నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నాయి. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి ప్రాథమిక రంగాలలో కాంతి ఆధారిత సాంకేతికతల అనువర్తనాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయి. వ్యవసాయ రంగంలో 'అగ్రి-ఫోటోనిక్స్' ద్వారా పంటల దిగుబడిని గణనీయంగా పెంచడం, నీటి వినియోగాన్ని హేతుబద్ధీకరించడం, హానికరమైన తెగుళ్ళను పర్యావరణ అనుకూల పద్ధతుల్లో నియంత్రించడం సాధ్యమవుతోంది. వైద్య రంగంలో, మరింత కచ్చితమైన రోగ నిర్ధారణ, చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఇమేజింగ్ టెక్నిక్‌లు కచ్చితమైన లేజర్ ఆధారిత చికిత్సా విధానాలు వ్యాధులను మరింత ముందుగా మరింత కచ్చితంగా గుర్తించడానికి సమర్థవంతంగా నయం చేయడానికి సహాయపడుతున్నాయి. ఇది రోగుల వేగవంతమైన పునరుద్ధరణకు దోహదం చేస్తోంది. సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో,




కాంతి వేగంతో అపారమైన సమాచారాన్ని క్షణాల్లో చేరవేసే ఆప్టికల్ ఫైబర్‌లు ప్రపంచాన్ని ఒక గ్లోబల్ విలేజ్‌గా అనుసంధానిస్తున్నాయి. విద్యారంగంలో కాంతి ఆధారిత సాంకేతికతలు బోధనా పద్ధతులను మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా తద్వారా మరింత సమర్థవంతంగా మారుస్తున్నాయి. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్నాయి. ఈ స్ఫూర్తిదాయకమైన అంతర్జాతీయ కాంతి దినోత్సవం సందర్భంగా, కాంతి అపారమైన శక్తిని దాని ఆధారిత సాంకేతికతల విశిష్టమైన ప్రాముఖ్యతను మనమందరం గుర్తెరుగుదాం. ముఖ్యమైన ఆవిష్కరణలు కేవలం ఉన్నత స్థాయి శాస్త్రీయ ప్రయోగశాలలకు లేదా ప్రత్యేక పరిశోధనా సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదు. వాటి విస్తృత ప్రయోజనాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి వర్గానికి అందుబాటులోకి రావాలి. విద్య, ఆరోగ్య సంరక్షణ స్థిరమైన అభివృద్ధి వంటి కీలక రంగాలలో కాంతి ఆధారిత ఆవిష్కరణలను విస్తృతంగా ఉపయోగించడం ద్వారా, మనం మరింత సమతా పూర్వకమైన, అభివృద్ధి చెందిన మానవీయ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించగలము. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు విధాన రూపకర్తలు ఒక ఉమ్మడి లక్ష్యంతో కలిసి పనిచేసి, కాంతిని మరింత సమర్థవంతంగా, సృజనాత్మకంగా ఉపయోగించుకునే మార్గాలను అన్వేషిద్దాం. తద్వారా, మనం ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించగలము. కాంతిని ఆవిష్కరణలకు మార్గదర్శకంగా, సమాజానికి వెలుగు దివ్వెగా నిలుపుదాం. ఈ కాంతి ప్రయాణంలో ప్రతి ఒక్కరి ఆలోచనలు, ప్రయత్నాలు భాగస్వామ్యం అమూల్యమైనవి. కలిసి సాగుదాం, కాంతివంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం.

# ఏఐ వ్యవస్థలను వాటి పాటికి వాటిని వదిలేస్తే ఏం జరుగుతుంది?

సొంతంగా సమాజాలు ఏర్పాటు చేసుకోగలవని తేలిన ఏఐ వ్యవస్థలు

పరస్పర చర్యలతో ప్రత్యేక భాషా నియమాలు, సంప్రదాయాల రూపకల్పన

మానవ సమూహాల మాదిరిగానే ఏఐలలోనూ సమష్టి ప్రవర్తన




లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ పరస్పర చర్యలపై శాస్త్రవేత్తల పరిశోధన ఏఐ భద్రత, మానవ విలువలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఈ ఫలితాలు కీలకం లామా, క్లాడ్ వంటి వివిధ ఏఐ మోడళ్లలోనూ ఇదే ప్రవర్తన నమోదు కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో, మరో ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. మనుషుల్లాగే ఏఐ వ్యవస్థలు కూడా తమకంటూ ప్రత్యేక సమాజాలను, భాషా నియమాలను, సంప్రదాయాలను ఏర్పాటు చేసుకోగలవని ఓ తాజా అధ్యయనం తేల్చింది. వాటిని వాటి మానాన వదిలేస్తే, అవి పరస్పరం సంప్రదింపులు జరుపుకుంటూ సొంత వ్యవస్థలను నిర్మించుకుంటాయని ఈ పరిశోధన స్పష్టం చేసింది. లండన్‌లోని సిటీ సెయింట్ జార్జ్ విశ్వవిద్యాలయం, కోపెన్‌హాగన్‌లోని ఐటీ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు సంయుక్తంగా ఈ పరిశోధన నిర్వహించారు. ఏఐ సాధనాలకు వెన్నెముకగా నిలుస్తున్న లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ ఒకదానితో ఒకటి ఎలా సంకర్షణ చెందుతాయో అర్థం చేసుకోవడమే ఈ అధ్యయనం ముఖ్య ఉద్దేశం. ఈ పరిశోధన వివరాలు 'సైన్స్ అడ్వాన్సెస్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధకులు ఈ ప్రయోగం కోసం ఒక 'నేమింగ్ గేమ్' (పేర్లు పెట్టే ఆట)ను ఉపయోగించారు. ఇందులో ఏఐ ఏజెంట్లు కొన్ని పేర్ల సముదాయం నుంచి పేర్లను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఒకే పేరును ఎంచుకున్నందుకు వాటికి ప్రోత్సాహకాలు లభిస్తాయి. కాలక్రమేణా, ఎలాంటి స్పష్టమైన మార్గదర్శకత్వం లేకుండానే ఏఐ ఏజెంట్లు ఉమ్మడి సంప్రదాయాలను, పక్షపాతాలను అభివృద్ధి చేసుకున్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. మానవులు కూడా ఒకే రకమైన నిబంధనలకు కట్టుబడి ఉండే అలవాటును ఏఐ ఏజెంట్లు అనుకరించాయని పరిశోధకులు తెలిపారు. అంతేకాకుండా, ఓ చిన్న ఏఐ ఏజెంట్ల సమూహం, పెద్ద సమూహాన్ని ఒక నిర్దిష్ట సంప్రదాయం వైపు నడిపించడం కూడా సాధ్యమైందని, ఇలాంటి లక్షణం తరచుగా మానవ సమూహాల్లో కనిపిస్తుందని వారు పేర్కొన్నారు. "మా ఫలితాలు ఏఐ వ్యవస్థలు ఎలాంటి బాహ్య ప్రోగ్రామింగ్ లేకుండా స్వయంప్రతిపత్తితో సామాజిక సంప్రదాయాలను అభివృద్ధి చేసుకోగలవని చూపిస్తున్నాయి. మానవ విలువలు, సామాజిక లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ వ్యవస్థలను రూపొందించడంలో ఈ ఫలితాలు ముఖ్యమైనవి" అని అధ్యయనం నొక్కి చెప్పింది. లామా-2-70బి-చాట్, లామా-3-70బి-ఇన్‌స్ట్రక్ట్, లామా-3.1-70బి-ఇన్‌స్ట్రక్ట్, క్లాడ్-3.5-సోనెట్ వంటి నాలుగు వేర్వేరు రకాల ఎల్‌ఎల్‌ఎంలను ఉపయోగించినప్పుడు కూడా ఫలితాలు స్థిరంగా ఉన్నాయని పరిశోధకులు తెలిపారు.

### నైతికపరమైన అంశాలు, భవిష్యత్తు

సమాజం నుంచి పొందిన పక్షపాతాలను వ్యాప్తి చేసే ఎల్‌ఎల్‌ఎం ఏఐల వల్ల తలెత్తే కొన్ని నైతిక ప్రమాదాలను ఎదుర్కోవడానికి తమ పరిశోధన ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ అధ్యయనం సీనియర్ రచయిత ఆండ్రియా బారోన్‌చెల్లి మాట్లాడుతూ, "ఈ అధ్యయనం ఏఐ భద్రతా పరిశోధనలకు కొత్త మార్గాలను తెరుస్తుంది. మనతో సంకర్షణ చెందడం ప్రారంభించిన ఈ కొత్త రకం ఏజెంట్ల ప్రభావం ఎంత లోతుగా ఉంటుందో ఇది చూపుతుంది. ఇవి మన భవిష్యత్తును కూడా ప్రభావితం చేస్తాయి" అని అన్నారు. "మనం ఏఐ కేవలం మాట్లాడటమే కాకుండా, మనలాగే చర్చలు జరిపే, సర్దుకుపోయే, కొన్నిసార్లు ఉమ్మడి ప్రవర్తనలపై విభేదించే ప్రపంచంలోకి ప్రవేశిస్తున్నాం" అని ఆయన జోడించారు.

# సినిమా చిత్రం

## అమీర్ ప్రయత్నం రాజమౌళిని ఆపలేదు !



ఇండియన్ సినిమాలో మహాభారతం లాంటి హిందూ మైథాలిజికల్ యాక్షన్ ను తెరకెక్కించడానికి రాజమౌళి కంటే బెటర్ డైరెక్టర్ మరొకరు ఉండరనేది కుండబద్దలు కొట్టి చెప్పొచ్చు. మహాభారతం ను ఐదు భాగాల ఫ్రాంచైజ్ గా తెరకెక్కిస్తానని, ఆల్రెడీ దా ని ెప్పై తనకు ఇప్పటికే ఓ ప్లాన్ ఉందని, తన సినిమాల్లో ఆఖరిగా మహాభారతమే వస్తుందని రాజమౌళి ఇప్పటికే స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. / కానీ ఇప్పుడు తాజా పరిణామాలు చూస్తుంటే రాజమౌళి డ్రీమ్ ప్రాజెక్టును మరొకరు తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. అది కూడా ఏ మాత్రం రాజమౌళి ప్రమేయం లేకుండా. రీసెంట్ గా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన నిర్మాణంలో మహాభారతం ఆధారంగా ఓ సినిమా రానుందని, ఈ సంవత్సరమే ఆ ప్రాజెక్టు ప్రొడక్షన్ లోకి వెళ్లనుందని, ఎంతో భారీగా మహాభారతం ప్రాజెక్టు తెరకెక్కనుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పలు భాగాలుగా తెరకెక్కనుందని, పలువురు డైరెక్టర్లు దీని కోసం వర్క్ చేయనున్నారని, అన్ని భాగాల షూటింగ్ ఒకేసారి మొదల వుతుందని, భారీ స్థాయిలో వాటిని రూపొందించనున్నట్టు అమీర్ తెలిపారు. పాత్రల సారూప్యతల ఆధారంగా నటీనటులను సెలెక్ట్ చేయనున్నామని కూడా అమీర్ చెప్పారు. అయితే అమీర్ ప్రొడక్షన్ కాబట్టి దేశంలోని స్టార్ కాస్టింగ్ ఈ సినిమాలో భాగమయ్యే ఛాన్సుంది.

అయితే అమీర్ తెరకెక్కించే ఈ ప్రాజెక్టు సక్సెస్‌ఫుల్ గా తెరకెక్కి ఆడియన్స్ ను మెప్పిస్తే అది రాజమౌళి తీయబోయే సినిమాపై కచ్ఛితంగా ఎఫెక్ట్ చూపే అవకాశముంది. రాజమౌళి తెరకెక్కించినట్టు మహా భారతాన్ని మరెవరూ తీయలేకపోయినా ఆల్రెడీ ఆ కాన్సెప్ట్ లో వచ్చే మొదటి సినిమాగా అమీర్ ప్రాజెక్టు కు మంచి లాభం చేకూరే అవ కాశముంది. ఆల్రెడీ మహాభారతంపై అమీర్ ఖాన్ నుంచి సినిమా వస్తుంది కాబట్టి రాజమౌళి తన డ్రీమ్ ప్రాజెక్ట్ ను వదులు కుంటారని చెప్పలేం. ఎందుకంటే మహాభారతమనేది ఓ మహా సముద్రం. రాజమౌళికి ఉన్న టాలెంట్ కు అతను ఏ చిన్న పా యింట్ ను తీసుకోనైనా ఓ పెద్ద ఫ్రాంచైజ్ ను సృష్టించగలడనేది తెలిసిందే. కాక పోతే తన డ్రీమ్ ప్రాజెక్టును నిర్మిం చడానికి కాస్త టైమ్ తీసు కుంటాడని తెలు స్తోంది.

రాజమౌళి మహా భారతం పై సినిమా చేస్తే దాన్ని మించిన సినిమా మరోటి ఉండదని చెప్పొచ్చు.

## అమీర్ ప్రయత్నం రాజమౌళిని ఆపలేదు !




ఇండియన్ సినిమాలో మహాభారతం లాంటి హిందూ మైథాలిజికల్ యాక్షన్ ను తెరకెక్కించడానికి రాజమౌళి కంటే బెటర్ డైరెక్టర్ మరొకరు ఉండరనేది కుండబద్దలు కొట్టి చెప్పొచ్చు. మహాభారతం ను ఐదు భాగాల ఫ్రాంచైజ్ గా తెరకెక్కిస్తానని, ఆల్రెడీ దానిపై తనకు ఇప్పటికే ఓ ప్లాన్ ఉందని, తన సినిమాల్లో ఆఖరిగా మహాభారతమే వస్తుందని రాజమౌళి ఇప్పటికే స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. / కానీ ఇప్పుడు తాజా పరిణామాలు చూస్తుంటే రాజమౌళి డ్రీమ్ ప్రాజెక్టును మరొకరు తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. అది కూడా ఏ మాత్రం రాజమౌళి ప్రమేయం లేకుండా. రీసెంట్ గా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన నిర్మాణంలో మహాభారతం ఆధారంగా ఓ సినిమా రానుందని, ఈ సంవత్సరమే ఆ ప్రాజెక్టు ప్రొడక్షన్ లోకి వెళ్లనుందని, ఎంతో భారీగా మహాభారతం ప్రాజెక్టు తెరకెక్కనుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పలు భాగాలుగా తెరకెక్కనుందని, పలువురు డైరెక్టర్లు దీని కోసం వర్క్ చేయనున్నారని, అన్ని భాగాల షూటింగ్ ఒకేసారి మొదలవుతుందని, భారీ స్థాయిలో వాటిని రూపొందించనున్నట్టు అమీర్ తెలిపారు. పాత్రల సారూప్యతల ఆధారంగా నటీనటులను సెలెక్ట్ చేయనున్నామని కూడా అమీర్ చెప్పారు. అయితే అమీర్ ప్రొడక్షన్ కాబట్టి దేశంలోని స్టార్ కాస్టింగ్ ఈ సినిమాలో భాగమయ్యే ఛాన్సుంది. అయితే అమీర్ తెరకెక్కించే ఈ ప్రాజెక్టు సక్సెస్‌ఫుల్ గా తెరకెక్కి ఆడియన్స్ ను మెప్పిస్తే అది రాజమౌళి తీయబోయే సినిమాపై కచ్ఛితంగా ఎఫెక్ట్ చూపే అవకాశముంది. రాజమౌళి తెరకెక్కించినట్టు మహాభారతాన్ని మరెవరూ తీయలేకపోయినా ఆల్రెడీ ఆ కాన్సెప్ట్ లో వచ్చే మొదటి సినిమాగా అమీర్ ప్రాజెక్టు కు మంచి లాభం చేకూరే అవకాశముంది. ఆల్రెడీ మహాభారతంపై అమీర్ ఖాన్ నుంచి సినిమా వస్తుంది కాబట్టి రాజమౌళి తన డ్రీమ్ ప్రాజెక్ట్ ను వదులు కుంటారని చెప్పలేం. ఎందుకంటే మహాభారతమనేది ఓ మహా సముద్రం. రాజమౌళికి ఉన్న టాలెంట్ కు అతను ఏ చిన్న పా యింట్ ను తీసుకోనైనా ఓ పెద్ద ఫ్రాంచైజ్ ను సృష్టించగలడనేది తెలిసిందే. కాకపోతే తన డ్రీమ్ ప్రాజెక్టును నిర్మించడానికి కాస్త టైమ్ తీసుకుంటాడని తెలుస్తోంది. రాజమౌళి మహాభారతంపై సినిమా చేస్తే దాన్ని మించిన సినిమా మరోటి ఉండదని చెప్పొచ్చు.

## వేట్టయాన్, ఎంపురాన్ ఇప్పుడు తుడరుమ్!




బాహుబలి - తరువాత తెలుగు సినిమా స్వరూపమే మారిపోయింది. ఆ తరువాత వచ్చిన సినిమాలు కూడా తెలుగు సినిమాని దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మార్చడంతో ఇండియన్ సినిమాపై చర్చ మొదలైంది. భాషల హద్దులని దాటి అంతా ఒక్కటేనని ఇది ఇండియన్ సినిమా అని అంతా చెప్పడం మొదలు పెట్టారు. ఒకప్పుడు ఇండియన్ సినిమా అంటే బాలీవుడ్ మాత్రమేననే అపోహాలు తొలగిపోవడంతో అందిరి దృష్టి టాలీవుడ్ పై పడింది. ఇదిలా ఉంటే పాన్ ఇండియా సినిమాల పరంపర మొదలైన తరువాత ఓ విచిత్రమైన అలవాటు మొదలైంది. ఇతర భాషల్లో స్టార్లు నటించిన సినిమాలని తెలుగులోనూ విడుదల చేయడం, వాటిని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం అనేది చాలా కాలంగా జరుగుతోంది. అయితే అప్పట్లో సినిమా విడుదలై సక్సెస్ అయిన తరువాత దాన్ని తెలుగులో డబ్బింగ్ చేసేవారు. కానీ %-%బాహుబలి%-% తరువాత ట్రెండు మారింది. ఒకేసారి ఇతర భాషలతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేస్తున్నారు. మరీ ముఖ్యంగా తమిళ, మలయాళ, కన్నడ సినిమాలు నేరుగా ఒకేసారి తెలుగులోనూ విడుదలవుతున్నాయి. అయితే ఇక్కడ ఓ విచిత్రం జరుగుతోంది. అదే మూవీ టైటిల్. తమిళ, కన్నడ, మలయాళ ప్రేక్షకులకు మాత్రమే అర్థమయ్యే టైటిల్స్‌ని యదాతదంగా తెలుగులోనూ పెట్టేస్తూ రిలీజ్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. %-%పొన్నియిన్ సెల్వన్%-%ని అదే పేరుతో రిలీజ్ చేశారు. అదేమంటే దానికి మించిన టైటిల్ ఈ సినిమాకి పెట్టడానికి లేదన్నారు. ఇదే పేరుతో రెండు భాగాలు విడుదల చేశారు. ఇక ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ కన్నడ మూవీ %-%కాంతార%-% కూడా అదే పేరుతో విడుదలైంది. దేవకళ నేపథ్యంలో సాగే సినిమా కాబట్టి, దీనికి మించిన టైటిల్ పెట్టడం కుదరదు కాబట్టి ఇదే టైటిల్‌ని తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ పెట్టి రిలీజ్ చేశారు. ఇక సూపర్‌స్టార్ రజనీ నటించిన %-%వేట్టయాన్%-% వంతు వచ్చింది. %-%వేట్టయాన్త%-% అటే వేటగాడు%-% ఇదే టైటిల్‌ని తెలుగులో పెట్టొచ్చు. కానీ అది జరగలేదు. అదే పేరుతో తెలుగులో రిలీజ్ చేశారు. మోహన్‌లాల్ నటించిన %-%ఎంపురాన్%-%ని కూడా అదే పేరుతో విడుదల చేయడం అందరిని షాక్‌కు గురిచేసింది. ఇప్పుడు ఇదే ఆనవాయితీని ఫాలో అవుతూ మోహన్‌లాల్ నటించిన మరో మూవీ %-%తుడరుమ్%-%. శోభన చాలా ఏళ్ల తరువాత మోహన్‌లాల్‌తో కలిసి నటిస్తున్న ఈ మూవీని ఇదే పేరుతో తెలుగులోనూ విడుదల చేస్తున్నారు. %-%తుడరుమ్%-% మలయాళ పదం. తెలుగులో ఏంటనేది ఎవరికీ అర్థం కాదు. అయినా సరే మా భాషలోని టైటిల్‌నే తెలుగులోనూ రుద్దేస్తాం అని మలయాళ, తమిళ సినీ వర్గాలు ఇలా తెలుగు ప్రేక్షకుల్ని కించపరచడం పలువురిని ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. హిందీపై యుద్ధం చేసే వారు సాటి తెలుగు భాషని ఇలా చులకన చేయడం ఏమీ బాగాలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## 'విశ్వంభర'కు ఇది ప్లస్సా మైనస్సా?





మెగాస్టార్ చిరంజీవి కొత్త చిత్రం 'విశ్వంభర' మొదలైనపుడు ఎంత హైప్ వచ్చిందో తెలిసిందే. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకుడు కావడం.. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' తరహా ఫాంటసీ కథ కావడం.. యువి క్రియేషన్స్ భారీ బడ్జెట్లో ఈ సినిమాను నిర్మిస్తుండడంతో మెగా ఫ్యాన్స్ ఎగ్జైట్మెంట్ మామూలుగా లేదు. చిరుకు సెకండ్ ఇన్నింగ్స్‌లో పెద్ద బ్రేక్ ఇచ్చే సినిమా అవుతుందని దీని మీద అంచనాలు ఏర్పడ్డాయి. కానీ టీజర్ రిలీజయ్యాక మొత్తం కథ మారి పోయింది. అందులో పేలవమైన విజువల్ ఎఫెక్ట్స్, విజువల్స్ చూశాక సినిమా చుట్టూ నెగెటివిటీ ముసురుకుంది.

దీంతో అప్పటిదాకా రెడీ అయిన విజువల్ ఎఫెక్ట్స్ కంటెంట్ అంతా పక్కన పెట్టి కొత్తగా వర్క్ చేయాల్సి వచ్చింది. ఈ కారణం గానే సినిమా నిరవధికంగా వాయిదా పడింది. అసలు వార్తల్లో లేకుండా పోయిన 'విశ్వంభర'ను మళ్లీ ప్రేక్షకుల దృష్టిలోకి తేవడానికి, హైప్ పెంచడానికి ప్రయత్నిస్తోంది చిత్ర బృందం. ఇందులో భాగంగానే ఇటీవల తొలి పాటను రిలీజ్ చేశారు. ఐతే అది యావరేజ్ అనిపించింది. తాజాగా ఈ సినిమా విజువల్ ఎఫెక్ట్స్ బడ్జెట్ గురించి మీడియాకు సమాచారం ఇచ్చారు. ఏకంగా రూ.75 కోట్లు ఎఫెక్ట్స్ కోసమే ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐతే ఒకప్పుడు ఇలా వీఎఫెక్స్ బడ్జెట్ గురించి వెల్లడిస్తే ఆశ్చర్యపోయి దాని గురించి చర్చించుకునేవారు జనం. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. బాహుబలి, కల్కి సహా పలు భారీ చిత్రాల్లో హాలీవుడ్‌కు ఏమాత్రం తీసిపోని ఎఫెక్ట్స్ చూసేశారు ప్రేక్షకులు. పైగా 'విశ్వంభర' వీఎఫెక్స్ ఖర్చు ఈ స్థాయికి వెళ్లడం వెనుక వేరే కారణాలున్నాయనే అనుమానాలు కూడా ఉన్నాయి. ముందు రూపొందించిన వీఎఫెక్స్ కంటెంట్ అంటే పక్కన పడేసి మళ్లీ వర్క్ చేయడం వల్ల బడ్జెట్ బాగా పెరిగిందని భావిస్తున్నారు. కాబట్టే వీఎఫెక్స్ బడ్జెట్ ఇంత భారీగా అయిందంటే ప్రేక్షకుల్లో పెద్దగా ఎగ్జైట్మెంట్ కనిపించడం లేదు. కాబట్టే ఈ 75 కోట్ల వీఎఫెక్స్ బడ్జెట్ వార్త ప్లస్ అవుతుందని చెప్పలేని పరిస్థితి.

## రూటు మార్చిన టాలీవుడ్ బిగ్‌స్టార్స్

సినిమా ఇండస్ట్రీకి చెందిన సెలబ్రెటీలు ఎక్కువగా హాలీడే ట్రిప్స్‌కి వెళ్లడం మనం చూస్తూ ఉంటాం. ముఖ్యంగా హీరోలు షూటింగ్ సమయంలో చాలా బిజీగా ఉండటం వల్ల ఫ్యామిలీతో సమయం గడిపేందుకు వారికి కుదరదు. అందుకే వారు షూటింగ్ లేనప్పుడు, ఏదైనా ప్రత్యేక రోజు సందర్భంగా హాలీడే ట్రిప్‌కి వెళ్లడం మనం చూస్తూ ఉంటాం. హీరోలు వారి ఫ్యామిలీ మెంబర్స్‌తో వెళ్లడంతో పాటు దర్శకులు సైతం ఫ్యామిలీతో ట్రిప్స్‌కి వెళ్లడం సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా చూస్తూ ఉంటాం. ఒకప్పుడు సెలబ్రెటీలు అమెరికా, బ్రిటన్ వంటి దేశాలకు వెళ్తూ ఉండేవారు. కానీ ఇప్పుడు రూటు మార్చారు. వారి కొత్త హాలీడే స్పాట్ దుబాయ్‌గా మారింది. ఈమధ్య కాలంలో స్టార్స్ మొదలుకుని చిన్న తెర సెలబ్రిటీల వరకు అంతా దుబాయి వెళ్లి అక్కడ ఎంజాయ్ చేసి వస్తున్నారు. టాలీవుడ్ స్టార్స్ కొందరు ఏకంగా అక్కడ భారీ మొత్తం ఖర్చు చేసి ఆస్తులను కొనుగోలు చేశారని తెలుస్తోంది. దుబాయ్ వెళ్లడానికి తక్కువ సమయం పడుతుంది, అంతే కాకుండా విమాన ప్రయాణ ఖర్చు కూడా అమెరికాతో పోల్చితే తక్కువ అవుతుంది. అందుకే సెలబ్రిటీలు దుబాయ్‌కి వెళ్లి కొన్ని రోజులు ఎంజాయ్ చేయాలని, హాలీడేస్‌ను అక్కడ గడపాలని అనుకుంటున్నారు. అందుకే దుబాయ్ ఈమధ్య కాలంలో టూరిజంలో దూసుకు పోతుంది. అల్లు అర్జున్‌తో పాటు మరికొందరు టాలీవుడ్ స్టార్స్, ఇండియన్ స్టార్స్ దుబాయ్‌లో ప్రాపర్టీ కొనుగోలు చేశారనే వార్తలు వస్తున్నాయి. పలువురు హీరోలు షూటింగ్ కి ముందు వారం లేదా అంతకు మించి ఎక్కువ రోజులు దుబాయ్‌లో చిల్ అవుతున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న డ్రాగన్ సినిమా షూటింగ్‌లో జాయిన్ కావడం కోసం ఎన్టీఆర్ ముందు దుబాయ్ వెళ్లి చిల్ అయిన విషయం తెల్సిందే. అల్లు అర్జున్ సైతం ఈ మధ్య కాలంలో దుబాయ్ ఎక్కువ సార్లు వెళ్తున్నారు. ఇతర దేశాలతో పోల్చితే దుబాయ్ అభివృద్ధిలో దూసుకు పోతుంది. షాపింగ్ కోసం కూడా దుబాయ్ వెళ్తున్న టాలీవుడ్ సెలబ్రిటీలు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతం దుబాయ్‌లో అన్ని అంతర్జాతీయ మోడల్స్ ఔట్ ఫిట్స్ లభించడంతో పాటు, అక్కడ సరసమైన రేట్లకు లభిస్తాయని సమాచారం. ఇండియాలో ఉంటే స్వేచ్ఛగా ఉండలేని సెలబ్రెటీలు దుబాయ్ వెళ్లి కొన్నాళ్లు ప్రశాంతంగా ఉండాలని అనుకుంటారు. అందుకే అమెరికాతో పోల్చితే ఈ మధ్య కాలంలో ఎక్కువ శాతం మంది దుబాయ్ వెళ్తున్నారు. అమెరికాలో రేట్లతో పోల్చితే దుబాయ్ రేట్లు తక్కువ ఉంటాయని అంటున్నారు. మొత్తానికి అన్ని విధాలుగా టాలీవుడ్ సెలబ్రెటీలకు దుబాయ్ అనేది అనుకూలంగా ఉంది. అందుకే అమెరికా, బ్రిటన్, మాల్దీవ్స్ వంటి దేశాలకు వెళ్లకుండా ఇలా దుబాయ్ వెళ్తున్నారు. దుబాయ్ వెళ్లి కథ చర్చలు జరపడం మొదలుకని, షూటింగ్స్‌ను సైతం అక్కడ సునాయాసంగా చేసుకునేందుకు వీలు ఉండటంతో అక్కడ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు.



## విజయ్ 'జననాయగన్' బిజినెస్.. ఇదెక్కడి డిమాండ్ సామీ!



విజయ్ 'జననాయగన్' బిజినెస్.. ఇదెక్కడి డిమాండ్ సామీ! తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ రాజకీయ సమరానికి ముందు చేస్తున్న చివరి సినిమా 'జననాయగన్'. ఈ సినిమాపై ఫ్యాన్స్ లోనే కాదు, బిజినెస్ వర్గాల్లో కూడా భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు హెచ్.వినోద్ డైరెక్ట్ చేస్తున్నాడు. విజయ్ గత సినిమాలు టాక్ తో సంబంధం లేకుండా మార్కెట్ లో మంచి బిజినెస్ చేశాయి. ఇక పలు విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. / ఇప్పుడు 'జననాయగన్' ఈ విజయ పరంపరను కొనసాగించేందుకు రెడీ అవుతోంది. విజయ్ ఇప్పటికే పాలిటిక్స్ తో బిజీ అయ్యాడు. ఇక ఇదే చివరి సినిమా అంటున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేకంగా చూడాలని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే షూటింగ్ ఫినిష్ కాకముందే ఈ సినిమా ఓటిటి, శాటిలైట్, ఆడియో, థియేట్రికల్ హక్కులకు ఇప్పుడే భారీ బిడ్ లు వస్తున్నాయంటే డిమాండ్ ఏ రేంజ్ లో ఉందో అర్థమవుతోంది. తాజా సమాచారం ప్రకారం 'జననాయగన్' డిజిటల్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో రూ.121 కోట్లకు సొంతం చేసుకున్నట్లు టాక్. విజయ్ గత సినిమాల రైట్స్ ను కూడా ఇదే అమెజాన్ భారీ ధరకు తీసుకుంది. కానీ ఈసారి ఫైనల్ సినిమాగా ఉండటం, ప్రేక్షకుల్లో ఉన్న భారీ హైప్ వలన ఈ రేటు దక్కినట్లు తెలుస్తోంది. ఇది సౌత్ సినిమాల డిజిటల్ హిస్టరీలో ఒక రికార్డ్ స్థాయి డీల్ గా చెబుతున్నారు. అంతే కాదు, ఈ సినిమాకు సంబంధించిన శాటిలైట్ హక్కులు కూడా భారీ మొత్తానికి వెళ్లాయి. సన్ నెట్‌వర్క్ రూ.55 కోట్లకు ఈ హక్కులను దక్కించుకుందని సమాచారం. విజయ్ సినిమాలకు తమిళంలో మంచి టీవీ టీఆర్పీ ఉండటంతో ఈ డీల్ సెట్ అయినట్లు తెలుస్తోంది. ఇక థియేట్రికల్ హక్కుల విషయంలో రోమియో పిక్చర్స్ రాహుల్ దాదాపు రూ.90 కోట్లకు ఈ డీల్‌ను లాక్ చేసినట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. అది కూడా కేవలం తమిళనాడు రైట్స్ అని తెలుస్తోంది. ఆడియో హక్కుల విషయంలో దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో ఉన్న టీ సిరీస్ సంస్థ ముందుకొచ్చింది. ఇప్పటికే విజయ్ సినిమాల్లోని పాటలు యూట్యూబ్‌లో మిలియన్లలో వ్యూస్ సాధించగా, ఈసారి కూడా మ్యూజిక్ భారీగా హిట్ అవుతుందనే నమ్మకంతో టీ సిరీస్ రూ.15 కోట్లకు డీల్ క్లోజ్ చేసినట్లు సమాచారం. మొత్తంగా చూస్తే దళపతి విజయ్ 'జననాయగన్' సినిమా రిలీజ్‌కు ముందే దాదాపు రూ.260 కోట్లకు పైగా బిజినెస్‌ని లాక్ చేసినట్లు సమాచారం. ఇది విజయ్ కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్ హిస్టరీలోను ఒక గొప్ప రికార్డ్. ఇక ఈ సినిమాతో విజయ్ రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో, సినిమా విడుదల సమయంలో మరింత రాజకీయ రేఖలు కూడా స్పష్టంగా కనిపించే అవకాశముంది. మరి సినిమా కంటెంట్ ఎంతవరకు క్లిక్కవుతుందో చూడాలి.

